గీ. నూటడెబ్బదియేడగును గన వెట్టి, శుల్కమును గొన్న నమ్మెదుచొప్పగాఁగ
నొరులనగి; యర్థవంతుఁడ నొక్కకొడుక, టనుచుఁ గట్నంబులడుగుటయందుఁబోన

గీ. నూటడెబ్బదియెన్మిదై నూలుకొనును, దమ్ము లన్నలు లేకుండ ధనము గలిగి
చదువుచున్నట్టివరుఁడు తా నొదవెనేని, కూఁతురు సుఖించు ననువారికోర్కె వెట్టి.

గీ. నూటడెబ్బదితొమ్మిదై నూల్కొనునది, వెట్టి ధనవంతుఁ డడుగుచు విత్తహీనుఁ
డడుగ, నవ్వుట, తనకేల యర్థ మొరుల, కేలవలనొ విచారింపుఁ డోలిదీని. ౧౭౯

గీ. నూటయెనుబదియవ వెట్టి నుసలనీయ, దత్త లేకుండవలయును నాఁడుఁబడుచు
లుండఁగూడదు చదువొండె నొండెయర్థ, మున్నవరుఁ డెమ్మనెడు తల్లియూహయేచి.

గీ నూటయెనుబదియొక్కటై నొడువఁదగిన, వెట్టియని పెండ్లియైనంతఁ బెండ్లికొడుకుఁ
జదువుమిష నిల్లటము దెచ్చి జనకులందు, భేదభావంబుఁ బుట్టించుపెద్దలందు. ౧౮౧

గీ. నూటయెనుబది పిదప రెండుగ నెఱుంగుఁ, డాత్మజకు భూషణమ్ములు నమ్మకైదు
నాళ్లలాంఛనములు రెండునడలబండ్ల, యద్దె ఖండించుకొనువారి యగడువెట్టి. ౧౮౨

గీ. నూటయెనుబదిమూఁడగును మహినొక్క, వెట్టి మేళము పల్లకి వీణపాట
హరికథలు గాక పెండ్లివా రందఱకును, వెండిపువ్వులపీఁటలం డెం డటన్న. ౧౮౩

గీ. నూటయెనుబదినాల్గగును మఱియొండు, వెట్టి యల్లుఁడు ఫలహారవేళ రాఁడు
పంపెదరె బావగారు నా బాగుగాదు, నేను బంపుట రం డెవరేని యనిన. ౧౮౪

గీ. నూటయెనుబదియైదగును గనుఁ డొక్క, వెట్టి విడిదెకు రా రొకవేళనైనఁ
జాకలియు మంగలియు నిన్నఁ జూఁచ నేన, వైచికొంటి నటం చాడువానియందు.

గీ. నూటయెనుబదియాఱగును దెలియుండు, వెట్టినొకదాని విడిదెలో వేఁడినీళ్లు
లేవు చాకలి బట్టలరేవు లేదు, కట్నములవేళఁ జూడుఁ డింక ననునప్డు. ౧౮౬

గీ. నూటయెనుబదియేడగును బరికింప, వెట్టి వేఱొండు చాకలీ విసరవేర
మంగలీ కాళ్లుపిసుకు మం చంగలార్చు, తిండిపోతులమేళంబు తెండుచోట. ౧౮౭

గీ నూటయెనుబదియెన్మిదౌను వివరింప, వెట్టి భోగముచానపై వెట్టిచూపు
పఱపి పరుఁ డని యదియెంచి వంచనంబు, చేయమిని గిన్కఁబోయెడు చెడుగునందు.

గీ. నూటయెనుబదితొమ్మిదై నుతికినెక్కు, వెట్టి యల్లుఁడు మేళము విడిచి యిపుడె
వెళ్లె మడిగట్టుకొన వానిఁ బిలువ రంచు, వరునిజనకుండు కసరు నవసరమునను.

సీ. నూటతొంబదియయ్యెను వినుం డొకానొక వెట్టిని భుజియింపఁ బిలువవచ్చి
వంటలైనవి లెండు పొరులంచటు వచ్చి రనిచెప్ప మీరేగుఁ డందఱ నిదె
కొనివత్తు నని పెండ్లికొడుకు తండ్రియన మీ కేల యాపని వారి నేల పిలువ
నీరు మర్యాదపోయెను రేపు కాకిచే వార్తపంపరె మెత్తవడఁగరాదు
పెండ్లిబిగువులు నడకలుఁ బ్రిదులరాను, చెంబులును బట్టుపంచెలు జేతఁబట్టు
కొనియెపోదుము బ్రాహ్మణు ననుపలేదు, చూచితిరె యని జామాత శోకమందె.

మత్త. నూటతొంబదియొక్క టయ్యెను నూతనంబగు వెట్టియే
చోటలే దిటు లల్కపానుపు చోద్య ముంగర మీయరా
మాటలాడక లేచివచ్చును మంచిపెండ్లికుమారుఁడే
సాటివచ్చెను మామ కల్లుఁడు చాలునంచని పల్కినన్. ౧౯౧

మత్త. నూటతొంబదిరెండు గాఁగ జనుల్వచింతురు వెట్టి నీ
వీటఁగాని మఱొక్కచో నిదివింత పానుపుమీఁది దే
పాటిదేనియు నాఁడుబిడ్డకు వచ్చుదుప్పటి చాకిదా
మూటఁగట్టెను పెండ్లిలాంఛనముల్ త్యజింతురె యంచనన్. ౧౯౨

మత్త. నూటతొంబదిమూఁడు గాఁగ మనుష్యు లెంచెదువెట్టి చెం
డ్లాట జూదము లాడరేకద యత్తపై మఱఁదంద్రపైఁ
జాటపాడరు పెండ్లికూఁతురు పాట లెంతవినోదమే
వాటమే భుజియించి మిన్నక పండుకొందురొ యందురేన్. ౧౯౩

మత్త. నూటతొంబదినాలుగౌను వినుండు వెట్టి నిదేమిటో
పాటపాడినఁ దిట్టు వెంకను భర్త స్త్రీలకుఁ బెండ్లిలో
నాటవిద్ప విలాసమాను గురమ్మ పాటలపుస్తకం
బేటికే నరసమ్మ పాడవె యేమి సిగ్గని పల్కుచోన్. ౧౯౪

మత్త. నూటతొంబదియైదు గాఁగ మను న్వినోదపువెట్టి యి
ప్పాట నెప్పుడు నాఁడువారల ప్రక్కప్రక్కల నుందురే
పాటిగా మగవారు భోగమువాండ్రమేళము చూడరా
దోటు జంకక చెప్పవే మఱియొక్కపాటని పల్కుచోన్. ౧౯౫

మత్త. నూటతొంబది యాఱటండ్రు వినుండు వెట్టిని చెల్లరే
మాటలాడకుఁ డమ్మ చెప్పును మామ్మ చెప్పవె బావతో
పాటువచ్చితినం చదేమిటి బావపే రెవరంచు స
య్యాటలాడుచుఁ దల్పుదగ్గఱ నమ్మలక్కలు నిల్చుటన్. ౧౯౬

మత్త. నూటతొంబదియేడుగాఁగఁ గొనుం జగం బొకవెట్టి దం
డాట గందవొడుల్ వసంతము లాడి కేరుచు నంతలోఁ
నాటుకొన్న విచారముల్ నయనంబులం దడివెట్టుచుం
బాటపాడుచు నప్పగించెదు వారిమోముల దైన్యముల్. ౧౯౭

మత్త. నూటతొంబదియెన్మిదై నది నూత్నమా నొకవెట్టి యా
ర్భాటమై యిరువంక వేడ్కలు వైభవంబులు చెల్లియుం
బాటకుల్ రజకుండు మంగలి బానిసల్ దనయింటిలోఁ
దీటుకోఁ బనిచేయుసంగతిఁ దెల్పినం జెవికెక్కదే. ౧౯౮

మత్త. నూటతొంబదితొమ్మిదైతగు నూత్నబంధుజనంబు లీ
పాటలాధరభర్త యెవ్వఁడు వానిమానిని యెవ్వరో
తేటయౌ నిపుడంచుఁ బ్రక్కలఁ దీర్చి చూచిన దంపతీ
పీటికాగ్రహణంబువేళను వెట్టి యిద్ధముగా మహిన్. ౧౯౯

సీ. ఇన్నూఱవదివెట్టి యిబ్బంగిఁ బెండిలి పరఁగిన వెన్క సంబంధు లొకటఁ
జేరి బావా యొడ్డుఁ జేరితి మీరైదు నాళ్లు నేఁ దలవంచినాఁడ నిపుడె
యెత్తితినఁ జూడు మింతచేసితి దొంగవేలెముగిన్నెకు వెండిప్రాఁత
మనకును మన కరమరికలే దాఁడువారలవెట్టిఁ దీర్పఁ దరంబుగాదు
మీపురోహితునకు మేమిచ్చితిమి మాడ, దానిరెట్టి మీరు తప్పకుండ
మాపురోహితునకు మఱవకయిందు నా, కబలినిష్ఠురంబు గాదటన్న. ౨౦౦

ఇది ద్వితీయశతకము.

తృతీయశతకము.

సీ. ఇన్నూటయొక్కటి యెసఁగును వెట్టి మంచిపనిఁ జేసితి విడ్డు చెల్లతేఁను
కట్నంబు లనుమాటఁ గట్టిపెట్టితివి కాలముగాదు బంధుజాలంబురాదు
చేత లేదని యిది శ్రేష్ఠమైనదియు నిర్బాధకమైనది ప్రష్వనన్న
మిడితివి హాయిగా నేగెద రంద అంచనఁ గొన్నికట్నము లందునంచు
రావలయు నింక నాయింట రాదుకార్య, మెట్లువచ్చును బ్రాఁతవారీయవచ్చుఁ
గాదె రాత్రిరి నేఁ గష్టకాలమందు, వానలోఁ బోయి చదివించివచ్చితి నన. ౨౦౧

క. ఇన్నూటరెండుగాఁ జను, లెన్నందగువెట్టి కోడలింటికిరాఁ గాఁ
జన్నవినోదము లెల్లను, సన్నుతగుణ లత్తలందు సాజములగుటన్. ౨౦౨

క. ఇన్నాటమూఁడుగాఁ బసఁ, గన్నియఁ గోడుకునకుఁ దెచ్చి కాముకుఁడై తాఁ
గొన్నటులు మామనాడుట, యెన్నఁడో చెప్పఁదగుమాట యిపుడనుచుంటిన్.

క. ఇన్నాటనాలుగవ వె, ఱ్ఱిన్నమ్మఁగవచ్చుఁ గొందఱికి ననుభవమం
దున్నకతంబునఁ జూపిన, కన్నియ మఱపించి యొండుకన్నియ నిడుటన్. ౨౦౪

క. ఇన్నాటైదవవెఱ్ఱి చ, నున్నాతనవధువు నత్తనుతియించుట యుం
గొన్నాళ్లుచనిన మిషలం, బన్నుచు నిందించుటయును బ్రకటంబగుచున్. ౨౦౫

క. ఇన్నాటాఱవవెఱ్ఱియు, సన్నుతముగఁ గోడలు తొలిసారెను దేఁజా
డన్నెలవుకొనినసంతస, మెన్నుచు నింటింటికత్త యేగి వచింపన్. ౨౦౬

క. ఇన్నాటేడవవెఱ్ఱి యా, నన్నెగడును సారెలోఁదనకు మొల్లముగా
సన్ననిచీరలు నగలు, న్నన్నవ్వుచు నత్తవధువునకుఁ జూపుటయున్. ౨౦౭

క. ఇన్నాటెనిమిదియవ వె, ఱ్ఱిన్నెలకొనియుండు స్నుషగుణిచి నలువురతో
డన్నదువు నత్తమాటల, నున్నగుణాగుణవిచార మూహింపంగన్. ౨౦౮

క. ఇన్నాటతొమ్మిదై తగుఁ, గన్నియ తనయాత్మజకు నగల్నాణెంబుల్
మిన్నగఁ దెచ్చినఁ బొగడుట, నున్నాయ్యనతెఁ దెగడుటను గనుం డత్తకృతిన్. ౨౦౯

క. ఇన్నాటపదవవెఱ్ఱిని, జిన్నది గొనివచ్చినట్టి చిల్లరసరకుల్
చిన్నవని చిల్లివని తన, కన్నెఱ చూపించు నత్తఁగనుఁగొనుఁ డార్యుల్. ౨౧౦

క. ఇన్నాటపదునొకండుగ, నెన్నందగువెఱ్ఱి కోడ లేమియుఁ బనిచే
యన్నేర దెట్లుపెంచెనొ, కన్నమ్మ యిదొక్కముద్దుగా యనునత్తన్. ౨౧౧

క. ఇన్నాటపదియు రెండగుఁ, జిన్నతనంబునను బనులుచెప్పక పనుపం
గన్నెకు నేర్పఁగ బడి నా, కున్నదొ యనునత్తగారి హుంకారములన్. ౨౧౨

క. ఇన్నాటపదుమూఁడగు, చున్నెఱయును వెఱ్ఱి తల్లి చూలాలైయు
న్నన్నెను బెండ్లికానపు, డన్నియుఁ జేసితి నటనుచు నత్తపలికినన్. ౨౧౩

క. ఇన్నాటపదియునాలుగ, నన్నెగడును వెఱ్ఱి నాల్గునాళ్లకుఁ గొఱవ
కైనాకోడలు దెచ్చిన, సన్ననిచీర యని యత్త సణుగుట యిలలోన్. ౨౧౪

క. ఇన్నాఱుం బదియేనగు, మొన్నఁటినాబిడ్డ సర్వము న్నేర్చెను నే
నెన్నఁడు నేర్పను పనిపైఁ, గన్నుంప దటంచు స్నుషను గసరెడు చోటన్. ౨౧౫

క. ఇన్నాటపదాఱగు నిది, యెన్నఁడు గదిలోననుండు నెన్నిపిలిచిన
న్విన్నట్టు లుండ దేమని, నన్నానోరె యని యత్త నసుకునయేనిన్. ౨౧౬

క. ఇన్నాటపదేడగు వె, ఱ్ఱి న్నేర్పరు లెప్పుడే నెఱిఁగికొందురు దాఁ
గన్నకొడుకుఁ గోడలు చెఱి, చెన్నామాట వినఁ డని వచించెడుచోటన్. ౨౧౭

క. ఇనూ్నఱుఁ బదియునెన్మిది, యన్నది తగు వెఱ్ఱి కోడలన్నను గుక్కం
గన్నీళ్లు నీరసంబుగఁ, గొన్నను దనకూఁతునకును గూర్చునయేనిన్. ౨౧౮

క. ఇనూ్నఱుం బందొమ్మిది, మన్ననఁ దగు వెఱ్ఱి కొడుకు మాటాడఁగనే
కన్నము వెట్టక కోడలి, బన్నములకు నత్త పాలుపఱచిన యేనిన్. ౨౧౯

క. ఇనూ్నట యిరువదగు నొక, తిన్ననిపనికైనఁ దప్పుదిద్దుచు నేవో
కొన్నిట లోపము లెంచుచుఁ, గన్నెపయిం జూపు నత్తగర్వంబెల్లన్ ౨౨౦

క. ఇనూ్నటిరువదియొకటగు, నన్నము దినవేల నీకు నైవండితి నే
నిన్నటిరాతిరి యని చలి, దిన్నిత్యముఁ గోడలికిని దిన నత్తయిడన్. ౨౨౧

క. ఇనూ్నటిరువది రెండగు, నిన్నటి నీకంచ మోడు నేఁదొలిసారెం
గొన్నది చూడవె యిది నా, గిన్నెయనుచు నత్త కన్నె గేలియొనర్పన్. ౨౨౨

క. ఇనూ్నటిరువదిమూఁడగు, నిన్నను గొన్నట్టికుండ నేఁడవిసెను నీ
కెన్న సరిపనిత గలదే, యెన్నఁడుఁ గనను నెడు నత్త హేళన మవనిన్. ౨౨౩

క. ఇనూ్నటిరువదినాలుగ, గున్నందనుతోడ నేర కూరను గారం
బున్నదె తప్పెన్నవు నే, నన్నను నల్లేఱు బండి వను నత్త యెడన్. ౨౨౪

క. ఇనూ్నటిరువదియైదగుఁ, జిన్నప్పుడు చూడ రామచిలుక ట్లుండెం
గన్నమ్మ సారమో నా, కన్నులసారమ్మొ స్నుషవికారము లనినన్. ౨౨౫

క. ఇనూ్నటిరువదియాఱగుఁ, దిన్నది యేమగునో యేపు దేరదు పనులె
ల్లన్నెనె చేసికొందును, సన్నగిలుం గోడలని దిసంతులు గొట్టన్. ౨౨౬

క. ఇనూ్నటిరువదియేడగు, మొన్నటియిరుగింటిసీతి ముప్పిరికడ్డీ
యన్నిపను ల్తాఁజేయుం, జిన్నది తనయత్తయంటచేయి గదుగుననన్. ౨౨౭

క. ఇనూ్నటిపదియెనిమిది, కన్నదరెదునంతయోఁడిఁగైకొని యరిపే
దన్నిట్టి త్రాడు సంపిరి, తన్నులగొట్టఁడమ్మ్యె నదియు దైవము యనినన్. ౨౨౮

క. ఇనూ్నటిమవదితొమ్మిది, కిన్నును మది దనియకున్న కన్నియఁ గొడుకే
మన్ననఁ జూచునొ లోకుల, కున్నోగులుటగాక యనుచు గోడొనరింపన్. ౨౨౯

క. ఇనూ్నటముప్పదగు నిది, చిన్నది ఛితుకద యెవేళఁ జిఱుతిండికినూ
నెన్నేతిఁ బాడు చేయును, దిన్నను రివట యని యత్త తిట్టునయేనిన్. ౨౩౦

క. ఇనూ్నటముప్పదియు నొక, టన్నది దినదినము దాని నంగడికనుచుం
దిన్నదిచాలక యని పెరి, మెన్నరు లెల్లవిన నత్త మిడికిన చోటన్. ౨౩౧

క. ఇనూ్నటముప్పదియు రెం, డున్నయవిదు లెఱుఁగుదురు గడుం దిండికి వాఁ
చున్నది తినని పిసరై, నన్నాథున కిడదు నంగనాచి యటన్నన్. ౨౩౨

క. ఇన్నూటముప్పదియుమూఁ, డున్నేర్వఁగవచ్చు నెఱుఁగఁడు పశూపం బెం
తున్నదొ యెంతైనదొ దీ, నిన్నమ్మను దెల్పు మెట్టని విచారింపన్. ౨౩౩

క. ఇన్నూటముప్పదియుమిూఁ, దన్నాలుసగాదె వెట్టి తమ్మునిబిడ్డం
గొన్నను గోడలుశబ్దము, విన్నపు డత్తలకుఁ బుట్టు వికృతిం దెలియన్. ౨౩౪

క. ఇన్నూటముప్పదేనగు, మన్నిగడును బుత్త్రుఁ డింటఁ జూచుచునుండన్
పొన్నమ్మ తినవె యన్నము, తిన్నంత నోకింత సేదదేఱు మటన్నన్. ౨౩౫

క. ఇన్నూటముప్పదాఱగుఁ, బున్నమనాఁ డింటనున్న పుత్త్రునితో నా
పిన్నది పలుకఁగ నొల్లక, మన్నని పేఁడ యని చెప్పి మఱపించినచోన్. ౨౩౬

క. ఇన్నూటముప్పదేడగు, నెన్నివిధంబులను నత్త యిడుబాధలకో
ర్వన్నేరక కోడలు మగ, నిన్నాళ్ళొల్పినను దల్లి నేరములెన్నన్. ౨౩౭

క. ఇన్నూటముప్పదెనిమిద, గున్నొగిలినకతన మాటకును మాట యనా
న్నన్నగడుచేయుఁ గోడలు, మన్నన లేదనుచు నత్త మఱిఁగిననేనిన్. ౨౩౮

క. ఇన్నూటముప్పదియు మిూఁ, దన్నవసంఖ్యయొకవెట్టి తల్లిని గొడుకే
మన్నను బెండ్లమువశమై, నన్నవమానించుఁ గొడుకనా వహియించున్. ౨౩౯

క. ఇన్నూటనలువదయ్యెడు, నన్నమునకుఁ బిలువఁ గో[illegible] లాఁకలితోసం
చు న్నందనుపడుకింటఁ బ, రున్నదురుద్దేశ మత్తయుడు కెఱుఁగంగన్. ౨౪౦

క. ఇన్నూటనలువదొక్కటి, విన్నమువగుఁ దొల్లితాను వివిధవిధములన్
జన్నము లత్తవలనఁబడి, యున్నది యిట మఱపువచ్చు టూహింపంగన్. ౨౪౧

క. ఇన్నూటనలువదియు రెం, డన్నది నీరాటరేవులం దత్తలపైఁ
గన్నెలు చెప్పుకొనినకత, లన్నియుఁ దమ రత్తలైనయప్పుడు మఱవన్. ౨౪౨

క. ఇన్నూటనలువదియు మూఁ, డన్నుడిఁ వెట్టియగుఁ గోడలన్నను గోపం
బున్నను బియ్యము చేటను, చున్నను బుట్టింటి కేగ నొప్పనిమతికిన్. ౨౪౩

క. ఇన్నూటనలువదియునా, ల్గున్నతియించెదరు వెట్టిఁ గోడలుపగయుం
జిన్నిమనుమఁడు ప్రియుండై, పన్నగ మరి పడగ యాత్మబంధువు నైనన్. ౨౪౪

క. ఇన్నూటనలువదేనగు, మన్ననచెడుఁ దల్లి నెట్టిమాటన్నను నే
మన్నను భార్యకుఁ గోపం, బన్నితిని మతిని బాధ నలసెడునరులోన్. ౨౪౫

క. ఇన్నూటనలువదాఱగు, నన్నింటికిఁ బంపు మొండె నాచెప్పినరీ
తిన్నివు మెలఁగుమొండె య, నన్నడఁకుచు నాలిమాట నడచినయేనిన్. ౨౪౬

క. ఇన్నూటనలువదేడగుఁ, గన్నెవినోదముగ నోమగఁడ దాఁచితి వే
ఱున్నమ లెస్సన ధనమును, నెన్నిక వేర్వడ్డ నరుని యేమఱుపాటున్. ౨౪౭

క. ఇన్నూటనలువదియెనిమిది, కన్నియలం దత్తలిపుడు కనఁబఱిచెదు నా
చిన్నెలు తమ్ముత్తెలుమును, పిన్నివిధంబులను బఱపు లేకరువిడు లే. ౨౪౮

క. ఇన్నూటనలువదియునిమిఁ, దన్నవసంఖ్యఁ జనువెత్తి తనయునితో నీ
చిన్నదిచెడ్డది విడువుము, ప్రన్ననివేఱొకతెఁ గొనుమురా యనుసేనిన్. ౨౪౯

క. ఇన్నూటేఁబది [illegible]గు నీ, వెన్నఁడు నొకదెబ్బవేయ విదిహేతువుగా
నన్నెదిరించును గోడల, టన్నను దలిమాట గొడును తౌననివిన్నన్. ౨౫౦

క. ఇన్నూటేఁబదియొక్కటి, కన్నెలుచదువుటను వచ్చుకష్టం బిది యే
వెన్నఁడు నాకోడంట్రము, కిన్నమ్మకు వ్రాయఁజాండు కమ్మల ననినన్. ౨౫౧

క. ఇన్నూటేఁబదిరెండగు, నెన్నఁడు మే మత్తమాట కెదురాడము మే
మెన్నియకార్యము లొనరిచి, నన్నోనాడ రని వృద్ధనారులు పలుకన్. ౨౫౨

క. ఇన్నూటేఁబదిమూఁడగు, నన్నను వెట్టునపు డంతె యవ్వల దినమం
దెన్నాఁడు మగలయెదుటం, దిన్నగ నిలువ మని యత్త దీర్ఘముదీయన్. ౨౫౩

క. ఇన్నూటేఁబదినాల్గగుఁ, బున్నెమె పురుషార్థమో యెపుడు నాటకముల్
వన్నెలపాటలపొత్తము, లున్నారుల కనుచు సత్తలు పనులుచోటన్. ౨౫౪

క. ఇన్నూటేఁబదియైదగుఁ, గన్నకొమారితెలు చదువఁగాఁ బొగడుచు దా
నిన్నెమ్మి స్నుషపఠించినఁ, గిన్నరకంఠమని యత్త గేలి యొనర్పన్. ౨౫౫

క. ఇన్నూటేఁబదియాఱగుఁ, జిన్నప్పుడు నాకుఁ దల్లి చిలుకసమర్థన్
మున్నాఱు చెప్పెఁ బుస్తక, మెన్నఁడు ముట్టనని యత్త యెచ్చిలియార్పన్. ౨౫౬

క. ఇన్నూటేఁబదియేడగు, చున్నది యొకవెత్తి సుతకు నూరకపాటల్
మిన్నగఁ జెప్పుమఁ గోడలి, కిన్నెర్పక పనులుచెప్పి కెడపినయేనిన్. ౨౫౭

శా. ఇన్నూటేఁబదియెన్మి దింట సుత నేకృత్యంబునం బిల్వ కిం
కెన్నాళ్లుందువె నేఁడొ రేపొ కొనిపోఁడే యింటేఁడు స్నిక్తల
మ్మన్నెపడ్డని యత్తచచ్చె ననునీమోహంబులేదమ్మ యీ
రెన్నాళ్లూరక యుందువే యనెడు మాతృప్రేమ వాటిల్లెడున్. ౨౫౮

శా. ఇన్నూటేఁబదితొమ్మిదై నెగడు వెత్తీయున్న నోయంచు ము
తన్నిండారఁగ నిప్పులు న్మిరెపగుండం బోసి తాను న్నతుం
డున్నిర్బంధము చేసి కోడలికిఁ గట్టు న్మాతిఁ గోడంట్ర మీ
తెన్నన్ లోకమునందు ధాత విధియింతే జాలిలేకుండఁగన్. ౨౫౯

శా. ఇన్నూటర్వదియైనవెత్తి విపలిప్తేప్తాన్నముం బెట్టి చ
చ్చె న్నిన్నెల్లను శూలనొప్పి కనిపించె న్నిత్యముం గుట్లబొం

తినన్నాళ్లుండుట గొప్ప కోడలని యావృత్యన్నతింబోలె నూ
ర్పు న్నాపుత్త్రినిఁ బోలెఁ బెంచితి దరిద్రుం డాత్మజుం డం చనుక్. ౨౭౦

శా. ఇన్నూటర్వదియొక్కటైనవలలు వేయింటం జగావెఱ్ఱి మే
మన్నాఁ డెక్కటక్కై కుమారిమెడలో హారంబు నీకిచ్చినం
గొన్నాఁ డబ్బ మరల్పఁ డెప్పటికి మాకుం దెచ్చి యీకున్న నీ
కన్నం బిక్కడ నున్న పొమ్మనుచు నిత్యం బత్త వేధించినన్. ౨౭౧

శా. ఇన్నూటర్వదిరెం డగుం గఱవుచే నిల్లెల్ల గుల్లయ్యె నీ
కు న్నీనాథునకున్ సరాసరిగ నాకుల్పోఁకలే నంపరే
యిన్నాళ్లిట్టులుగాదు నీకుఁ బడి పోచ్చె నెందుఁ దెత్తు న్నరే
యున్నం దిండువు లేదటంచు స్నుషఁ బస్తుంపించు నాయత్తచేన్. ౨౭౨

శా. ఇన్నూటర్వదిమూఁడగుం జడియ కేదీ యింట లేనప్డు మా
య న్నేమైనను బంపునట్లు గలదా యాధారమా వ్రాఁత యం
చన్న న్మాటకు మాట యోపలుర నీ కట్లున్నదా చూడుమం
చు న్నాసాగతిఁ దిట్టు నత్త మగువన్ సోల్లుంఠవాక్యంబులన్. ౨౭౩

శా. ఇన్నూటర్వదినాలుగుం దరుణమందేమానితిం; దల్లికిం
గన్నం దే మన సయ్యకుం బడుచు పైఁ గన్నిట్టు లాయిద్దఱుం
గన్నన్ గౌరిని బెండ్లిచేసి సుతు నిక్కట్లంబడం ద్రోతు రిం
కెన్నో భేదము లాలకింపుఁ డొగి నేనిం దెల్ల వాక్రుచ్చెదన్. ౨౭౪

శా. ఇన్నూటర్వదియేనగు న్సతకు మాతృప్రేరణం జన్న పెం
డ్లి న్నేనొల్లనటంచుఁ బుస్తెలను బల్మిం ద్రెంపి వేఱొక్కచో
సన్నాహంబునఁ బెండ్లిసేయు జనకు న్శంసింతురో యజ్ఞులై
కన్నం గైకొనువారి మెచ్చెదరొ యుక్తం బెట్లొ యోజింపుఁడా. ౨౭౫

శా. ఇన్నూటర్వదియాఱులో జనకుచే నేర్పడ్డయల్లుండు దాఁ
జన్నం వైవవశంబు కన్య యిదియే శాస్త్రీయమా పెండ్లి సా
కున్నీవే వతి వంచుఁ దొల్తటివిధుం గోరున్ ద్వితీయంబు స్త్రీ
కున్నే యీకలిలో వివాహ మనుచున్ యుక్తు ల్విడంబింపఁగన్. ౨౭౬

శా. ఇన్నూటర్వదియేడగు న్సతిని దా నిష్టంబులే కేలఁడే
ని న్నాబిడ్డని కాంత, సంతుఁ గొనిపో నేనీయ నీబిడ్డనం
చున్నాథుం డెదురాడి చేకొనును విజ్ఞుల్ తీర్పరు, ల్దీన ని
గ్గున్న న్వీరిటు రచ్చకెక్కుదురె మీ రూహించి నిందింపరే. ౨౭౭

శా. ఇన్నూటర్వదియెన్మిదౌ నిటులు వా రీనంచుఁ బోనంచు నె
న్నెన్నో వాదములాడ రచ్చలను జేయిం త్రింగనా యత్త మా
చిన్న త్రీఁడుపుచెప్పులోపునసె యీ సిగ్గోర్వలేనట్లు గాఁ
జన్నన్ శాస్త్రులు పూర్వవాదమును జర్చ ల్మానకున్నందునన్. ౨౬౮
శా. ఇన్నూటర్వదితొమ్మిదౌ నువిదతా నిచ్ఛింప కాత్మేశు నే
గు న్నానాగతులన్ వసించు నితరక్రోడంబుల న్నాథుఁడు
న్నిన్నంబో టొకయింతలేక మసలు న్స్వైర్వైఱుమార్గంబులం
గొన్నాళ్లేఁగఁగ నజ్ఞత న్నిజసతిం గూడుం బ్రమాదంబునన్. ౨౬౯
క. ఇన్నూటడెబ్బదగుఁ బతి, యు న్నాతియు విడఁగ బిడ్డ శోకవాడైనం
బిన్నలుఁ బెద్దలుఁ దీరుతు, రన్నిసు వెవ్వరినిగోరు నవ్వారు గొనన్ ౨౭౦
క. ఇన్నూటడెబ్బదియునొం, టన్నందను నేను నేను నందన నని యీ
కన్నియ పెండ్లివ్యయం బెటు, లన్నటు లని వాదగింతు రాలు న్మగఁడున్. ౨౭౧
క. ఇన్నూటడెబ్బదిపయి, న్మిన్నగ రెండగును వెత్తి మిథ్యావాదం
బు న్నెఱపి యత్త జనకులఁ, జిన్నంబుచ్చుటను స్నుష కృశించెడునచటన్. ౨౭౨
క. ఇన్నూటడెబ్బదియుమూఁ, డు న్నమ్మఁగవచ్చు బిడ్డఁడును బతిలేరే
నిన్నిట మునిఁగి చత్తున, టన్నంతటి దుఃఖ మాత్మ నత్త యిడినయేన్. ౨౭౩
క. ఇన్నూటడెబ్బదియునా, ల్గు న్నరు లెఱుఁగుదురు తల్లి కొడుకును వడి గొం
తున్నులిమి స్నుషను నూతను, సన్నకసన్నగను విడుచుసమయంబులలోన్. ౨౭౪
క. ఇన్నూటడెబ్బదేనగు, వెన్నిక నధికారులెటేఁగి యిది యేమనినం
గన్నియకు మూర్ఛయున్నది, నిన్నను జేఁదునపు డట్టె నెలకొనియె ననన్. ౨౭౫
క. ఇన్నూట డెబ్బదాఱగు, నన్నాతి వధియించు బెటేఁగి యందఱు ధనమం
దున్నట్టితీపిఁ బత్నియు, చన్నంతనె బిడ్డ నిచ్చుసందర్భమునన్. ౨౭౬
క. ఇన్నూటడెబ్బదేడగు, చన్నిగడును బతిని సుతునిఁ జూడక యిడుమల్
చన్నన్నేలని సతి నూ, తన్నిట న్మునిఁగి ప్రాణతతిఁ గోల్పోవన్. ౨౭౭
క. ఇన్నూటడెబ్బదెనిమిద, గు న్నూనెను ముంచినట్టి కోకను ధరియిం
చు న్నిప్పువెట్టుకొను స్నుష, యెన్నివిధంబులను నత్త నీఁగుటకొఱకై. ౨౭౮
క. ఇన్నూటడెబ్బదియునం, తన్నవకంబగును వెత్తి తనకష్టంబుల్
తన్నత్తవెట్టుపాటులుఁ, జిన్నపురోణి నిడి నూతిచేరువ నిడిపోన్. ౨౭౯
క. ఇన్నూటెనుబదియగు వినుఁ, డెన్నివిధంబులును గలవు పృథ్విని గన్యం
బున్నమ్ము లత్తవెట్టుట, కన్నెలు పెట్ట రని స్నుష స్వగతము నుతింపన్. ౨౮౦

క. ఇన్నూటెనుబదియొక్కటి, చన్నది మంచి దినపమ్ము చూన విధము తా
నెన్నుట యెట్లని యత్తల, మిన్న విచారంబుగఁగుర మి న్నరసినవోన్. ౨౮౧

క. ఇన్నూటెనుబది రెండగుఁ, గన్నెల కత్త లోకయప్డు కఱవైనను మే
మున్నామని యూఁడుఁబడుచు, లున్నిద్రలు వెట్టుపాటు లోకశతకంబై. ౨౮౨

శా. ఇన్నూటెన్బదిమూఁడగు న్సతికిఁ బ్రాఘేయక్రియన్ వృద్ధయై
మూన్నాళ్లట్టుడికించినట్లు స్నుష బా ముల్వోట్టి పోనత్త దాఁ
జిన్నప్డే విధవాత్వమంది సహజం జేరు న్సదా కాలముం
బన్నంబు ల్వఱప న్ననాంప యువతిత్వప్రాభవం బొప్పఁగన్. ౨౮౩

క. ఇన్నూటెన్బదినాలుగ, గున్నా నాగతుల వీరు గోలిపెడి బాధల్
దిన్నన్నము నీరగు నోడు, వ న్నేనని నడుముఁగట్టి వచ్చితి నేనిన్. ౨౮౪

క. ఇన్నూటెన్బదియైదగుఁ, గన్నియలం దెచ్చి యమ్మఁగా బేరము చే
యు న్నాకిమ్మని కొను నే, తెన్నున వచ్చినది యంచుఁ దెలిసికొనకయే. ౨౮౫

క. ఇన్నూటెన్బదియాఱగుఁ, గన్నియ ముచ్చిమిని దెచ్చి కైకొనుఁ డేఁబెం
ప న్నేరఁ దల్లిలేదయి, యున్న దటం చంటఁగట్టి యొకకొంత గొనన్. ౨౮౬

క. ఇన్నూటెనుబదియేడగుఁ, గొన్నంతఁ గ్రమక్రమముగ గుణములఁ గనిన
న్విన్నను మాటల మోసము, చెన్నగుఁ బితయేఁడి యేమిచేయుదు రవలన్. ౨౮౭

క. ఇన్నూటెనుబదియెనిమిది, కన్నపుహొంగలు గ్రహించి కన్నియలను నె
ప్డన్నను దలిదండ్రుల కెఱుఁ, గన్నేరకయుండ నోసటఁ గాల్తురదయాతన్. ౨౮౮

క. ఇన్నూటెనుబదితొమ్మిద, గు న్నందనులందు నాసగొని యత్నమునం
బ్రన్ననిమిత్తం డెందే, సున్నను బల్మినిహరించు నుదుటులు గలుగన్. ౨౮౯

సీ. ఇన్నూటతొంబది యెసఁగుఁ బ్రయత్నించి కొన్నబిడ్డని చెవుల్గుట్టి సూది
పువ్వులు నడ్డకాల్పులు చిన్నెమచ్చలు నమరించి పెంచుచు నాత్మజనకు
లెఱిఁగి యేడ్చుచువచ్చి యిమ్మని బతిమాల నున్నాఁడు మీకింక నొకఁడు వీని
- నిందు మా కిందున్న నేమిలోపము సర్వమును మీఁదె మాకొహమును గనుండుం
వచ్చుచును బోవుచుండుఁడు వలసె నేని, గొనుఁడుమీకేమి నేఁగల్గఁ గుఱ్ఱ కిరువు
రైతి మయ్యల మతనికి హాయిగాదె, యనుచు బుజ్జవమునఁ బంపు నాతఁ డున్న. ౨౯౦

క. ఇన్నూటతొంబదొక్కటి, చిన్నకుమారులను దెచ్చి స్వీకృతిఁ బెనుపన్
మన్నిగొనుమారి వారిని, దిన్నఁగఁ గూర్చుండ కలఁతఁ దెచ్చికొనుటయగా. ౨౯౧

క. ఇన్నూటతొంబదియురెం, డన్నలఁ దమ్ములను జేరు స్వార్జిత మని యెం
దున్నతనినో పరార్ధ్భకుఁ, గొన్నను స్వార్జితము పరుఁలకును బోవు ననన్. ౨౯౨

క. ఇన్నూటతొంబదియు మూఁ, డు న్నిజశిశువులకుఁ బెళ్లిపుటలో జనకుల్
గొన్నట్రైరుం బరయుట చే, విన్నసువుగఁ జెప్పవచ్చు వెఱ్ఱి యటంచున్. ౨౯౩

క. ఇన్నూటతొంబది యొన్నా, ల్గు న్నాపతిపేరు నాకుగురుపే రని వా
దు న్నెరయఁ జేసి తుదకే. తెన్నునఁ బో కబ్బి యనుచుఁ దేల్చ నరయుఁడా. ౨౯౪

సీ. ఇన్నూటతొంబది యేనగు నొక్కఁగా నొకబిడ్డ యింక నేనొప్పకొనను
దేవునిపే రను తెలివ నింకొకసారి గానిమ్ము యిప్పుడు గాదునాదు
తలిదండ్రులు పెద్దలుఁ గలసినచో త్వొట్టుగా నటన్న తనపతితో వధూటి
యింకి పట్టినిరి తెంపు హీననామముతేల యనఁగ హీనులె నాదు జనను లిస్సి
పొమ్ము నీయ తండ్రియో హీనుఁ డగుఁ తల్లి, హీనురా లటంచు నీరసమునఁ
గొట్టుకొనుచుఁ దిట్టుకొనుచును దంపతుల్, పేరు పెండ్లిదాఁకఁ బెట్టరేని. ౨౯౫

సీ. ఇన్నూటతొంబదా ఱెప్పుడుఁ బుట్టిన బిడుతలు నిలువకపోయిరేని
నాసారిపుట్టిన యా బిడ్డయెన బ్రదుకునన్ బ్రదుకఁ బెంటపైఁ బాఱవైచి తెచ్చి
పెంటయ్య యని పుల్లలేవి స్తరిలోఁ బెట్టి పుల్లయ్య పుల్లాకు పుల్లి యనుచు
సీదిరపుంబనుల్ చేసి చింపిరి యను వెఱ్ఱయ్య యని బల్మి విభ్రజంపి
బాఁపనయ్య యటంచును బాముఁజంపి, పాముమంత్రంబునేర్చి సుబ్బయ్య యనుచు
రాజునయ లిబ్బలొందిన స్వరాట్సమాఖ్య, నాత్మజమ్ముల నామధేయములు సేయ. ౨౯౬

క. ఇన్నూటతొంబదేడగు, మన్నామము వెట్టుఁ డేసు మనిచెద నీబి
డ్డ న్నాధన మిచ్చెద నిట, సన్నిలుపుఁ డటన్న వృద్ధనారుల మమతల్. ౨౯౭

క. ఇన్నూటతొంబదెనిమిది, చెన్నగుఁ దనమనుమరాలిఁ జెంతమెలపుకొం
చు న్నీవు తల్లిఁ జేరక, యున్నం బన్నసరవిత్తు నూ యని నేర్పన్. ౨౯౮

క. ఇన్నూటతొంబదితొమ్మిదై, దు న్నాల్గగు నత్తపేరిడుహితకరము కా
ల న్నిస్సలలోఁ జూపిన. దా నన్ని ముద్దరాలియాశయ మెన్నన్. ౨౯౯

గీ. మూఁడునందలు లెక్కఁగా నొన యా ఖ్యాతను వెఱ్ఱి యందలి భేదము ల్వివిధముల వ
చింపఁ బోఁచినయట్లు మాపింపుదారి, నోటవాసముచేయుచుండును సతంబు. ౩౦౦

ఇది తృతీయశతకము.

చతుర్థశతకము.

గీ. మూఁడునందలుయొక్కటై మరియు వెఱ్ఱి, మతమనఁగ నాత్మసమ్మతమార్గమునందు
నడచుటయుకాక యొకరియాజ్ఞ మనకేల, యనుచు నున్మార్గుఁ డందుమాధ్యమున నిలుచు

గీ. మూఁడువందలరెండగు ములుచవెట్టి, ద్వైత మెక్కుడు తక్కు వద్వైత మనుచు
మాధ్వులును స్మార్తులనతి ప్రమాదముగను, వాదులాడెడుచోట నివాసముండు. ౩౦౨

గీ. మూఁడువందలమూఁడగు మూర్ఖలేల, వాదుసేయంగ నెందు మాత్రప్పుగలిగి
కున్నదే చూడుఁడని వైష్ణవోత్తములు వి, శిష్టమద్వైతమును గొనిచెప్పువెట్టి. ౩౦౩

గీ. మూఁడువందలనాల్గగు మున్నుఋషుల, నిర్ణితిం గొన్నఋగ్యజుర్ని యమ మొదలి
శాంకరంబని రామానుజం బటంచు, మాధ్వమని గ్రుద్దులాడెడు మనుజులభ్రమ.

క. మున్నూటైదుగ వెట్టియ, గున్నెరసిన త్రిమతములను గొట్టుచు శైవం
బన్నది వైష్ణవ మన్నది, మున్నొకవీరపదయుతి సముద్భవమైనన్. ౩౦౫

క. మున్నూటాఱగువెట్టి యు, గన్నాగము పాశుపతము గాణాపత్య
బు న్నైశాచరశాక్తే, యోన్నతమతము లవి లేచి యూఁగాడెడుచోన్. ౩౦౬

గీ. మూఁడువందలయేడుగా మొనయువెట్టి, క్షాపణికమును గాపాలికంబుభైక్షు
దీక్షకంబనఁ దన్మతధ్యేయదైవ, తములు శాస్త్రము లున్నట్టి స్థలములందు. ౩౦౭

గీ. మూఁడువందలయెన్మిదౌ మునుపటివియుఁ, గా కమానుషికంబులు గాఁగబౌద్ధ
మనుచు నూహామ్మదీయమంచును నడుమను, క్రైస్తవంబంచుఁ దన్మతకర్త లలర. ౩౦౮

గీ. మూఁడువందలతొమ్మిదౌ ముఖ్యమతము, ప్రబలిప్రాచుర్యమునకురాఁ బ్రభులుప్రజల
నియతిచేయించుటకుఁ బ్రయత్నించునవస, రంబునం దోఁచు కష్టఘోరకృతులందు.

గీ. మూఁడువందలపది మురువయ్యెనీవల, వీరిఁజూచి కొంతవెట్టిపుట్టి
రాట్టులనుచు రాజరాజులంచును స్వాము, లనుచు వెలసియుండి రందునందు. ౩౧౦

క. మున్నూటపదునొకండగు, నున్నతిగను వర్ణమునకు నుపవర్ణంబు
త్పన్నంబై వాదడుచుచు, నన్నేచూడుమని వింతనాటక మాడన్. ౩౧౧

సీ. మూఁడువందలమీఁద మూఁడునాల్గులవెట్టి ప్రభవించెఁ జిలవలుపలవ లేచి
బ్రాహ్మణాదులు స్వగౌరవము వెల్లడికాఁగ విప్రవినోదులఁ బెట్టికొనిరి
రాజులు బట్టులఁ బ్రబలంబుచేసిరి సాలిపెద్దిలు మాసటులు దాస
రులు పిచ్చుకుంట్లును రుంజలు పొడపిచ్చుకలు నిట్లు ప్రతిపరగౌరవంబు
గూర్చిముచ్చటింపఁ గోరి యాచకవృత్తి, వారికమరఁ జేసి స్వధనపుష్టి
నెవరివారి వారు వృద్ధిసేయఁగ నవి, కొన్నిజాతు లగుచుఁ గూడె నిందు. ౩౧౨

గీ. మూఁడువందలపదుమూఁడు ముచ్చటగును, మతము వెట్టిని రాజులు మానుకొనిరి
పాలనమ్మును బ్రాణము ల్గోలుపోయి, రెంపటో యని యాలించినందుకతన. ౩౧౩

సీ. మూఁడువందలపదుమూఁడు పైనొక్కటౌ వెట్టిని జదువుఁడీ విబుధులార
యిన్నూటతొంబదా అన్నదానికిఁ గ్రిందఁ జేరులలోఁ జిత్రవిధము లిట్టు

పీ. సుబ్బరావని కే. సూర్యరావని రెవెల్. రామచంద్రుఁడం చీ. యమ. పంతు
లని టీ. కె. చార్యులం చని సీ. పి. రావని డబ్లియు వెంకన్న డాటరు మున
లమ్మయంచు యం. వి. హాలంచు నీరీతిఁ, బేరులందు వింత వెడలు చుండె
నిల్లుఁ బేరుఁ బోయి యింగ్లీషుపాడియాడ్షు, రములు నిల్చునేమొ క్రమముగాను.

క. మున్నాటుపదేనయి నిలు, చున్నత్యముగాఁగను పరిశుద్ధుఁడు దేవుం
డున్నాఁడన లేఁడన లే, కున్నం గల్గినను నిష్ప్రయోజన మనినన్. ౩౧౪

క. మున్నాటుపదాఱగు లేఁ, డన్నను దోషంబు గలఁడు ప్రారబ్ధంబుం
గన్నంత దేవుఁడున్నాఁ, డన్నది నిశ్చయము తెలియ ననవసర మనన్. ౩౧౫

క. మున్నాటుపదేడగు మను, వున్నంతటి శక్తి యిప్పు డుండదు కష్టిం
చె న్నిలిపె మంచిదారిని, మన్నిక బ్రదుకుటయె మనకు మంచిది యనినన్. ౩౧౬

క. మున్నాటుపదియెనిమిది, నెన్నఁడు దేవునకు శక్తి హీనంబగునే
చిన్నతనం బటులనకుము, తిన్నని మార్గమ్ము నీకుఁ దెలియదనియనన్. ౩౧౭

క. మున్నాటుపందొమ్మిది, యన్నది మనశక్తి యుడిగె నా దేవుని జూ
డన్నేరము మున్నిటివా, రన్నం గన్గొనఁగఁ జాలి రని వాదింపన్. ౩౧౮

శా. మున్నాటిర్వదియౌ స్వశక్తియుడుగం బో దెందు నానాఁటికిన్
మున్నెవ్వారును జూడనట్టి విషయంబు ల్గాంచుచున్నార మం
చున్నిల్గుం గలవానిఁ గానఁ డితఁడా నూతన్నాంశము ల్చూచుఁ జా
లు నన్నవ్వంగలరంచుఁ జేవిసరుసల్కు ల్పల్కువానిం గనన్. ౩౨౦

క. మున్నాటిర్వదియొక్కట, గు న్నా దేవుఁ డధికుండు గొఱ నీదేవుం
డన్నతనిబుద్ధిలేమికిఁ, జిన్నగవుగాక ప్రతిగఁ జెప్పవు రేనిన్. ౩౨౧

క. మున్నాటిర్వదిరెండగు, నన్నింట నహోరుమేయ మగుమావేదం
బన్నను నమ్మఁడు తనతను, వు న్నగులానవిరించినారు హో యని నిక్కన్. ౩౨౨

సీ. మున్నాటయిర్వదిమూఁడగు నెట్టులో వేదంబులును సత్యవేదములును
దానిలోఁ గ్రొత్తప్రాఁతలభేదములు నన్ని వేదంబులను దొల్లి వింతగాను
గ్రుడ్డికిఁ గనులొసంగుటకు గొడ్రాలికి బిడ్డనొసంగను బేదరాలి
కర్థంబులీయఁ బ్రత్యక్షమా దేవుఁ డీ యత్యర్థనాగరకాగ్రగణ్య
కాలమున నొక్కరికి నెందుఁ గానరాని, కారణముఁ జెప్పఁజాలరు కాలశక్తి
యుడిగె నన నొప్పుకొనరు పూర్వాదితమ్ము, లనుగ్రహించుచు నీతుల ననువదింత్రు.

క. మున్నాటిర్వదినాల్గగు, చున్నది మావేదమొల్లఁ జూపింపు ననుం
బెన్నెఱుంగగు నట్లె, జ్ఞన్నను మిన్నరయము నిందు నరయఁగరాదే. ౩౨౪

క. మున్నూటిరువదిరైయొపగు, మున్నిటిబోధకులు నిప్పుచుట్టిరి తినిరం
చున్నదువు నివుడు బోధకుఁ, డెన్నఁడు తానేముచేసె నిహిహీ యనఁగన్. ౩.

క. మున్నూటిర్వదియాఱగు, చున్నది యావను లను మాట పురాణము లనెడుమా
టున్నది మా గ్రంథంబుల, నున్నవె మీదాన నమ్ము నుడికింప ననన్. ౩

శా. మున్నూటిర్వదియేడగు న్మనువు మీ భూగోళశాస్త్రంబులోఁ
గన్నారే మిము నేలు దేవుఁ డెపుడుం గాఁపుం డునాముంచుకొం
డ న్నేమాయొవరెస్టు గాంచితిమి మింటు న్నియశాస్త్రంబులోఁ
గన్నారా శనిలోనివట్నముల నాఁగా విన్ననామంబులన్. ౩

శా. మున్నూటిర్వదియెన్మి దాబుధునిలో భూపాలత్తులు రాజ్యముల్
గన్నా మచ్చట మాఁవారల్ గురుకులన్ గం డెక్కియున్నారు మీ
చిన్నెల్లన్నిన వారు చేరగుటచే సిద్ధంబు మేమెల్ల మీ
కన్నన్మందు జనించినార మని సాక్ష్యేచిత్రిఁ జూపించుటన్. ౩

శా. మున్నూటిర్వదితొమ్మిదయ్యె శిశు నమ్మం డిమ్ము భాగ్యమ్ముల
న్నన్నమ్మన్ స్వగతంబు గావునను విజ్ఞానంబు మెండై నగున్
దన్నుంబోయి సుఖింపనిందు పరమానందంబున న్భార్యతో
డన్నాబిడ్డలతోడ నంచని దవిష్ఠంబైన తావందినన్.

గీ. మూఁడువందలముప్పది మూర్తులనును, బూజయేమని తెగడి తాము నటు ప్రొ
ప్రాస్వప్నష్టులమాటల కత్తైమోస, పోయి కడగండ్లఁబడువారిపొంత నిలుము.

క. మున్నూటముప్పదియు నొక, టిన్నప్పుఁడు తావళము కటినిజుట్టును జే
తన్నిమురుఁ గంఠమునఁగల, నన్నున్నిందింపు నకనినాట్యానుస్మృతిన్.

క. మున్నూటముప్పదియురెం, డున్నె వినఁజాల దేవుఁడు గుడినిలుచు నే
యన్నతఁడుఁ గట్టు నొకగుడి, నన్నని తానచట నఱచు నగరేల బుధుల్.

గీ. మూఁడువందలముప్పదిమూఁడు వఱలు, జీవహింసయొనర్చి యాజింప నవ్వి
నిత్యయజ్ఞము సేయు నన్నెరుపఱచి, మిన్నకుండిన బుధులసమీపమందు.

క. మున్నూటముప్పదియునా, ల్గిం న్నెర వచింప మతముఁలోఁ గలవెఱ్ఱి
న్యెన్నివిభక్తులు శివభ, క్తున్నెత్రము లెత్తిచూడ దోష మటన్నన్.

క. మున్నూటముప్పదేనగు, నన్నిటికిని ముందు తిరుపదాంకము లేదే
నిన్నిరసం బనుచుఁ దిరు, వన్నెలపులి తిరుకటుకని భాషించెదుచోన్.

క. మున్నూటముప్పదాఱగు, నన్నింటికిఁ జివర లింగమని చేర్పుచునం
గన్నియ యాత్తయలింగము, యన్నములింగ మని పల్కొననవినుచోటన్.

క. మున్నూటముప్పదేడగు, నన్నిట హాత్రపేరు లేనియది ద్రోహం బం
చున్నారాయణ నాకున్, వెన్నుఁడ విభుఁడవని భక్తి వెట్టిరి బలుకన్. ౩౩౭

క. మున్నూటముప్పదెన్మిది, యెన్నికి రామానుజా ప్రహేంద్రా బసవా
తిన్నఁడ తిమ్మఁడ యనుచు, న్నెన్నెన్ని దగకంటిఁ దలఁచ విడచిరయేనిన్. ౩౩౮

గీ. మూఁడువందలముప్పది మూఁడునాలు, స్మార్తుఁ డానన మొప్పు వైష్ణవుఁడు చూడ
రాడు వైష్ణవుతోఁ బల్కరాదు శైవుఁ, డనెడుని జ్ఞానభయము దెలుచునపు డెన్న.

గీ. మూఁడువందలనలుబది మరియు వెట్టి, వాడుక సమామయశ్రీవ్యారపట్టినమ్ము
ననిరి లక్ష్మీనృసింహావస్థన మటంచుఁ, జెప్పుకొనుమాటలనుబట్టి గొప్పగాను. ౩౪౦

క. మున్నూటనలుబదియునొక, టిన్నవతియనంతరమున డొక్కను మదమా
నన్నముఁ దినియుండరక యా, మున్న విడెంబుగొనఁ దానమొనయం గనినన్.

క. మున్నూటనలుబదియు రెం, టన్నరులను వెట్టిపట్టు నవ మున్నము పాల్
వెన్నలు కదళీఫలములుఁ, దిన్నయనంతరము విడెము దినఁ గొందఱలోన్. ౩౪౨

గీ. మూఁడువందలనలుబదిమూఁడు మూఁతి, మీఁద మీసమున నియోగి మెఱయు శక్తి
లేనివాఁడికి గొఱిగింపఁగానరాదె, తారతమ్య మటంచు సంతసముగొన్న. ౩౪౩

గీ. మూఁడువందలనలుబది మొనసి నాల్గి, టిని వహించిన వెట్టి రొట్టినన వినుఁడు
తనపితామహుఁడో ప్రపితామహుండో, మంత్రి యని లీవ సేఁడు దంభములుగొట్ట

క. మున్నూటనలువదియైదగు, నన్నితఁడు చూచినపుడు నమయను మను నేఁ
గొన్నాళ్లు చదువు చెప్పితిఁ, జిన్నప్పుడు పేద యిప్పుడు స్థితిమంతుఁ డనన్. ౩౪౫

క. మున్నూటనలువదాఱగు, నున్నతపదవులను గొన్నయుద్యోగులకె
ల్లన్నైన గురుఁడ ననునొకఁ, డున్నయవిధిఁ జూడఁడుఁ బలుకఁడుం బుడుకఁ డనన్

క. మున్నూటనలువదేడగుఁ, జెన్నప్పా! వీఁడు నాగుశిష్యుఁడు నాచేఁ
దిన్నాఁడు మెట్టికాయల, నన్నగరాధీశు నెదుటనుం బడవెఱచున్. ౩౪౭

క. మున్నూటనలువదెనిమిది, మున్నితఁడు నాజనకు ప్రభుత్వమునం దె
ప్పున్నన్నెత్తుకొనెడువాఁ, డిన్నాఁటికిఁ బెద్దయయ్యెనే యన నిలుచున్. ౩౪౮

గీ. మూఁడువందనలువది తొమ్మిది, దిని వచింతురు నన్నిప్డు తేలిచూడఁ
దోసమాల్ నేన నేర్పితి నున్నతంపు, బదవి యీతనికబ్బె నం చుదుటు నేని. ౩౪౯

గీ. మూఁడువందలయేఁబది వీఁడొ నేను, జదువుబడిలోనె చదివెను జట్టుబంద
యిప్పు డధికారియయ్యె నే దేని పదవి, నిమ్మనిన ప్రాఁతరాదని యొసురు ననిన. ౩౫౦

క. మున్నూటేఁబదియొక్కటి, విన్నఁదనం బింతలేక వీఁడొక ప్రభువా
చిన్నది తెవరదు మును మా, పిన్నాయన పిడుగటంచుఁ బ్రేలినయెడలన్. ౩౫౧

శా. మున్నా ఱేఁబది రెండగుం గొలువులో ముజ్జిడ్డుగా వైదికుల్
గొన్నా రన్నిపదంబు లప్పుడు నియోగుల్ నేఁడు చేకొన్నవా
రున్నా రేకద మంత్రిశేఖరు లటం చుద్వేజితు ల్వల్కఁగా
విన్నంత న్నగిరేయూరకుండ కదియే విస్రంభ మాత్మంగొనన్. [illegible]

గీ. మూఁడువందలయేఁబదిమూఁడు గొరలు, వెఱ్ఱి వైదికుపట్టు లోవెదఁగ ప్రశ్వి
ముందుగలిపెదవా యని పుత్రుఁడిట్టు, నమ్మలక్కల యాత్మమర్యాద నరయ. [illegible]

శా. మున్నా ఱేఁబదినాల్గునా జగములో మూర్ఖుల్ విశేషించి వే
పౌన్నత్యంబున మీఱుటం గులముమర్యాదల్ విసర్జించి రా
జున్నట్లార్యుఁడు నార్యుపోలికిని నైక్యం బంత్యజుం డర్యున
ట్లున్నానాగతులం జరించుటది చెల్లుం బండితాసహ్యమై. [illegible]

శా. మున్నా ఱేఁబదియైదగున్ స్థితికినిమ్మందేని వేషంబుఁ గై
కొన్నన్ గుడ్డల కేమిలోప మవినాకుం జిక్కవో యక్షరం
బు న్నేరం డతిగర్వియై తిరుగుచో మోసంబు నాటిల్లు నే
నన్నన్నచ్ఛెదు చెప్పువారెవరో యంచల్లాడు నావెఱ్ఱికిన్. [illegible]

శా. మున్నా ఱేఁబదియాఱుగా మనుజుమోముం జూడఁగానే యితం
డిన్నాఁట న్వసియించువాఁడు కుల మిద్దీవృత్తిలోవాఁడు నాఁ
డెన్నారంగను వేష ముండదయినన్ శ్రేష్ఠత్వముం బాసి పో
వున్నవ్వం దలవంపులందనది యొప్పు న్వెఱ్ఱియై సొఱ్ఱియై. ౩

శా. మున్నా ఱేఁబదియేడగుం బలువు రల్పుల్ గొప్పవేషంబుతో
డన్నిల్వంగఁ బ్రమాదబుద్ధి నిటురండా యంచుఁ బీఠంబుచూ
ప న్నేనర్హుఁడఁగా నటం చపుడు దాఁపన్నేక స్సిగ్గొంది ప
ల్కన్నాఁ డం దవమానమాఁగద వివేకుల్దాని శ్లాఘింతురే. ౩

శా. మున్నా ఱేఁబదియెన్మిదౌ నధికుఁ డున్మత్తాత్మవేషుండుగా
నున్నం గాంచు నగౌరవం బొకట నెయ్యుర్బాంధవుల్ మెచ్చ ర
చ్ఛన్నంబైన స్వకాంతి దెల్ప ననుచున్ సాధారణాకారతం
గొన్నం గొందరుగా కగర్వ లది లోకువ్వెఱ్ఱిగా నెన్నరే. ౩

శా. మున్నా ఱేఁబదితొమ్మిదౌ నధికుఁడేమో దానుగొన్నట్టి యా
యౌన్నత్యస్థితి కల్పనెత్తఁ గడ దాయంజూడఁ దానల్పతం
గన్నం గాంచునుగాని యల్పు నధికుంగావింపఁగా నేర్చునే
యెన్నం దెవ్వ రొసంగి రీయధికృతిన్ హీ యంచు వెఱ్ఱెడ్చెనన్. ౩

శా. మున్నూటర్వదియై తలిర్చు వృషభంబుం బోనివేషంబుతో
డన్నక్కాఱువు లిస్సి నోరు మిపపండబ్బెత్తు శక్తుండు గాఁ
డన్నా యేటికి నీని కీ పొగరు వే యన్లేకయా వేష మి
ట్లున్నా మీయెడ మేనునొప్పి యని తానూర్పుచ్చు నావెఱ్ఱియున్. ౩౬౦

శా. మున్నూటర్వదియొక్కటౌ పలుకునే స్త్రీలు వేషంబులం
జిన్నల్పెద్దలుఁ బోవుపోకడలనేఁ జిత్రంబులన్ వ్రాసి క్రిం
ద న్నిర్మాణచమత్క్రియ న్దెలిపి పొత్తిం బొందు చేయం దలం
పున్న న్మానితి నింకఁ జెప్ప నని యేమో వెఱ్ఱి వాక్రుచ్చినన్. ౩౬౧

క. మున్నూటర్వదిరెండవుఁ, దన్నుం బలపఱచుకొనఁగఁ దక్కిన ప్రాణిం
దిన్నం దిననూహించిన, నన్నరుసజ్ఞాన మధికహాస్యాస్పద మై. ౩౬౨

గీ. మూఁడువందలయఱువదిమూఁడు తప్పు, గాదు జీవికి జీవిగాక మతియొండు
గలదె బ్రాహ్మణులు దినుశాకములు ప్రాణు, లనఁదగదొ యంచు వాదించు నతనివెఱ్ఱి.

క. మున్నూటఱువదినాలుగ, ను న్నాకాహారమునకొకోపుక్రైను భూ
మిన్నిఖిలజంతువులు నే, సున్నది యేటికని యొక్కఁ డూహింపఁడయేన్. ౩౬౪

క. మున్నూటఱువదియైదగు, చున్నది మ్మునిన బ్రాహ్మణోత్తము లౌకయేఁ
ట న్నమలరె గజమస్తక, సన్నిభ మగుమాంస మనుచు సరిపుచ్చుకొనన్. ౩౬౫

క. మున్నూటఱువదియాఱగు, నెన్నెతి భగవంతుఁ డఖిలమృగముల సృజియిం
చె న్నరుఁ డన్నితి దానెఱుఁ, గన్నెరక చంపి తిని యఘుం బొందఁగూర్పన్. ౩౬౬

క. మున్నూటర్వదియేడిటఁ, బన్నగమంత్రమ్ము నేర్చి పాముపగిదినుం
ట న్నరుఁడుపాట్లకాయఁ ది, నన్నడకిన నవ్వు వెఱ్ఱి నానాగతులన్. ౩౬౭

క. మున్నూటఱువదియెనిమిది, యెన్నఁడు హింసయని మదిని నెంచనివాఁడుం
బున్నమ నమహసఁ బెండిలిఁ, దిన్నది తప్పెఱచి యని విధిం గొనియాడన్. ౩౬౮

క. మున్నూటఱువదితొమ్మిది, ఘున్నలు నెద్దులును జావఁ దోలాలిచికొనం
దిన్నం బాపముగా దగు, నన్నది విడనాడి చంపి యటుచేయ నగున్. ~~౩౬౯~~

క. మున్నూటడెబ్బదియగుం, జిన్నప్పటినుండి పెంచి చివికినపసి మేఁ
పన్నెరక కటికకు విలు, చున్నరుఁ డని యొకట వెఱ్ఱి శోకించునయేన్. ౩౭౦

క. మున్నూటడెబ్బదొక్కటి, యెన్నఁడు చచ్చునిది కాఁపు లిచ్చుట యెన్నం
డిన్నాఁడె కొండ మని విష, మున్నఱలకుఁ బెట్టు దుష్టపురుషులకేద్చున్. ౩౭౧

క. మున్నూటడెబ్బదియురెం, డు న్నెర్పున నెఱేఁగి యట్టిదొంగల గృహము ల
మ్మన్నెర్చిరి పడుగొడ్డుల, నన్నా యని వెఱ్ఱినవ్వు నాసమయమునన్. ౩౭౨

గీ. మూఁడువందలడెబ్బదిమూఁడు నఱక, నెత్తు రంతయుఁ బోవునం చొత్తి మొత్తి
యుడుములను గోతిలోనింపి యూరఁబందు, లను వధించెడు సమయములను బూసం

క. మున్నూటడెబ్బదియునా, ల్గన్నెర్తురు విజ్ఞులెఱుఁగఁ గుక్కలు క్షుధచే
నన్నపుటేలుసొచ్చినఁ దోఁ, కిన్నఱకిన హింస యనని కష్టుని దూఱన్. ౩౭

క. మున్నూటడెబ్బదేనగుఁ, జిన్నంతటినుండి జోఁడు చెఱిచి శుకంబున్
సన్ననిగూడునఁ బెంచిన, యన్నరులవినోదమునకు వ్యాఖ్యానముగన్. ౩౭

క. మున్నూటడెబ్బదాఱగు, నన్నము ముక్తె నని కాకియఱుతం గుదెగ
ట్టిన్నాటఁగట్టి నది పడు, ఖిన్నత గలకాల మతనిఁ గిల్బిషుఁ జేయన్. ౩౭

క. మున్నూటడెబ్బదేడగుఁ, గన్నపుఁగుక్కలను బట్టి కాఁగెడుగంజిన్
వెన్నునఁబోసిన దుష్కృతి, కన్నాళ్లకు ముక్తియంచు నెంచెడు వెఱ్ఱిన్. ౩౭

క. మున్నూటడెబ్బదెనిమిది, యున్నది సర్వజనసమ్మతోద్యత్కృతి హిం
సన్నం దోషము గట్టఁగ, నెన్నెమ్మల కిమ్ముబలు లనేకార్భటిగన్. ౩౭

క. మున్నూటయెనుబదికి నొక, టిన్నూనము న్యూనముగ ఘటించెడు నదియూ
నెన్నికల జంతువులఁగొనఁ, బన్నినయురులాది బోనుపర్యంతంబున్. ౩౭

క. మున్నూటయెనుబదియగున్, దున్నల కొమ్ములకు నుక్కుదుస్సిన నవి తా
మున్నన్నినాళ్లు దుఃఖము, నన్నరులను దిట్టుననుచు నలఁగెడు వెఱ్ఱిన్. ౩౮

శా. మున్నూటెన్బదియొక్కటౌ విసముపై ము న్నీఁగ కాల్మోపి యా
సన్నాన్నాదుల వ్రాల దోషమనునాచార్యుల్ సదా యంగడుల్
పన్నం గప్పరుగార్తు లర్భకుల నార్పం గాంచుచుం బల్కకే
యున్నం దీనికి నర్థ మే మనుచు నా యున్మాద మాశించినన్. ౩౮

క. మున్నూటెనుబదిరెండగుఁ, బన్నుగ సారస్వతమునఁ బండితులు కవుల్
మున్నిటివారలు మొదలుగ, నెన్నికఁగనఁ జేసినట్టివెల్లను వెఱ్ఱుల్. ౩౮

శా. మున్నూటెన్బదిమూఁడగు న్బుధుఁడు సంపూర్ణాఖిలామ్నాయముల్
హ్వాన్తస్సెజ్జమునందు నిల్పి పలునావృత్తు ల్వచోవైఖరిం
బన్నంబు ల్తడఁబాటులేక నుడువున్ వ్రాల్వోయుచోఁ బట్టి వె
క్కన్నన్నం గనలేదె తొల్లియనఁడే కౌటిల్యుఁడం చాడినన్. ౩౮

క. మున్నూటెన్బదినాలుగ, గున్నందికులోద్భవుండు గొనకొని యలతి
మ్మన్న తన చక్రబంధము, నన్నిలుపఁడె తిమ్మనయన నడకెడు వెఱ్ఱిన్. ౩౮

క. మున్నూటెనుబదియైదగు, సన్నుతకావ్యముల యజ్ఞ స్వప్నములోనం
గన్నవి నుడివిన నందఱు, నున్నను లేకున్నఁ గలల నూటాడింపన్. ౩౮

క. మున్నూటెనుబదియాఱగు, నెన్నఁడొ పెద్దన్న వేఁటప్పృత్త మశేషం
బున్నొడువఁ గర్త యెదుటికి, నిన్నాఁడును సైంధవంబు నెఱుకులఁ దేఁజక్. ౩౮౬

క. మున్నూటెనుబదియేడగు, నెన్నాఁడును గావ్యములను నింతులు చదువ
న్వెన్నంజవేయ నవయువ, సన్నుతి యొనరింప వెట్టి సహియింపదయేక్. ౩౮౭

క. మున్నూటెనుబదియెనిమిద, గు న్నారులు చదువుకొనఁగఁ గూడినకృతి యొం
దున్నదని యన్నియును బుగు, యోన్నతినే చెప్పననుచు నొగి వెట్టి యనక్. ౩౮౮

క. మున్నూటెనుబదితొమ్మిది, యన్నియుఁ బురుషాంకితంబు లైనను స్త్రీలుక్
మన్ననఁ "గుర్రుఁడనయ్యా", నన్నేలు మటంచుఁ గీర్తనము సేయ నగుక్. ౩౮౯

గీ. మూఁడువందలతొంబదిం బురుషుఁ డతివ, వర్ణనము సేయ నతివ దా వ్రాయు కవిత
నతివ వర్ణించు నే వింతయనుసరణపు, వెట్టిరా యని యొక వెట్టి విహసియింప. ౩౯౦

క. మున్నూటతొంబదియునొక, టన్నిలువను వెట్టి కవి తపంబడ నదియే
మిన్నయని తప్పు త్రోవల, న న్నెలవగునట్టి వేర్చి కూర్చినయెడలక్. ౩౯౧

క. మున్నూటతొంబదియురెం, ట న్నొగులను వెట్టి యర్థ్వాణముదాఁక పటూ
క్తిన్నిలిపి పిదపఁ జేలవ, ము న్నీరసరచనఁ గథను మొదలిడి చెఱుపక్. ౩౯౨

గీ. మూఁడువందలతొంబదిమూఁడు మూడు, నెందు పద్యాంతములు వీడ విడియుఁ బదుకె
నిమిదివర్ణాలందున నిమిడినవియొ, యనుచుఁ బరిహాసమున వెట్టి యాడెనేని. ౩౯౩

క. మున్నూటతొంబదియునా, ల్గు న్నొక్కి వచింపవచ్చుఁ గుఱ్ఱఁడును గవి
త్వోన్నతికి నడుముగట్టి ధ, రన్నేలను భువి వసుంధరను నవని ననక్. ౩౯౪

క. మున్నూటతొంబదేను గ, విన్నేనని కుకవి విఱ్ఱవీఁగుచు భాషా
భ్యున్నతికిఁ గృషియొనర్పక, యున్నది చెడఁగొట్టుకొను నొహో యనువెట్టిక్.

క. మున్నూటతొంబదాఱగు, నన్నిలోకంబు బుధగణానకుం దెప్పెక్
వ న్నెఱఁ నెక్కలి నని యొరు, ల న్నిరసించెడు మహాత్ములాఘువముఁ గనక్. ౩౯౬

క. మున్నూటతొంబదేడగు, నన్నంవలు గౌరవించి నాయెద్దికి రా
కున్నను వారికి బిచ్చము, సున్న యటంచుబ్బు భావశూన్యుని వెట్టిక్. ౩౯౭

క. మున్నూటతొంబదెనిమిదిఁ, గొన్నాఁడను బట్టి మింకఁ గొదవే యనుచు
న్మన్నును మిన్నును వెదకి క, ను న్నీచపుసేవఁ జదువును విడుచు నహహా. ౩౯౮

గీ. ఒకటితక్కువ నన్నూఱు నొరయువెట్టి, నల్పమేధావి పరిశోధకాగ్రగణ్యుఁ
డై రచించెడు రచనలయందుఁ గలుగు, లోపములఁ బండితులు చూడనోపనపుడు.

శా. నన్నూఱౌను బురాతనాంధ్రకృతుల న్నాణ్డెఱు వర్ణించుటం
గన్నా న్వారి కజీర్ణరోగముల నక్కాలంబునం బాధయుం

డుఁ న్నాఁ డెవ్వఁడు నావకాయఁ గొనిరాఁడుం డీన నానాఁడు తే
కున్నా నిల్వపదార్థము ల్దినుట తప్పో యంచు శోధించినన్. ౪౦౦

ఇది చతుర్థశతకము.

పంచమశతకము.

శా. నన్నాటొక్కటియా మహాత్ముఁడు మదీనాలోన విశ్వస్తుఁ జే
కొన్నాఁ డాదినమాది నేఁటికిని నాగుం గొంచెకొంచెంబుగాఁ
జన్నాఁ డాకవి కాళిదాసు మును విశ్వస్తాభవేత్త్యాదిగా
నున్న ట్లింతక చెప్పె నంచు సభలోనూహ ల్వెలార్పంగడున్. ౪౦౧

గీ. నాల్గువందలరెండు నెన్నంగవచ్చు, వెఱ్ఱిగాఁ దాను గుకవియై పెలుకవులను
గుకవులనకున్నఁ గృతికి లోకువ యటంచు, వెనుక ముం దేమి గన కన్న వేళయందు.

గీ. నాల్గువందలమూఁడు వింతయగువెఱ్ఱి, పండితుఁడు తనజ్ఞానంబు వ్యర్థముగను
"బూజుపూర్వం"బనుచుఁ "ద్రోసిరా" యటంచుఁ బ్రొద్దుపుచ్చుచుఁగనినవ్వఁబోవు నె

గీ. నాల్గువందలనాల్గు ప్రజ్ఞాని ననుచు, విజ్ఞుఁ డను దానేమి విశ్వమునకు
నుపకరించెను దాను నేను నొకరూపు, గాదె యని యొక్కపండితుఁ గని హసించ

గీ. నాల్గువందలయైదగు నాల్గుముక్క, లడ్డదిడ్డంబుగా నేర్చి యాలుబిడ్డ
లను విసర్జించి సన్న్యాస మనుసరించి, బంధువులపంచతిన్నెలు పట్టితిరుగ. ౪౦౨

క. నాలుగువందలయాఱగు, నేలలు గాషాయములను జెప్పలు ముక్క
ద్దాలును గ్రాలఁగ యతినని, వాలాయము ధనికుబండ్లపయి నడయాడన్. ౪౦౩

క. నాలుగువందలయేడగుఁ, గాలముఁ గర్మంబు నంత్య కాలముఁ దెలుపం
జాలుదు నని ధరిఁజేరును, జాలికుఁ డాత్మగతి యెఱుఁగఁజాలఁ డని నగన్. ౪౦౪

క. ~~నాలుగువం~~దలయెనిమిది, కాలుం జెయి విదిర్చి మేఘగంభీరముగాఁ
జాలఁగఁ జెప్పును నీతుల, నాలాగునఁ దాను జేయఁ డనువెఱ్ఱియగున్. ౪౦౫

క. నాలుగువందలతొమ్మిది, పోలన్ దుర్గర్వమునను భూప్రజలను బ
ద్వాలిని దూషించెడుకవి, నాలము గావించువెఱ్ఱి యజ్ఞుఁ డటంచున్. ౪౦౬

క. నాలుగువందలపది యగుఁ, జాలం డొకపనికిఁ జేయఁజాలెడువారిం
దేలిక నిందించును గలి, కాలమురా యనుచు మూఢుఁగని విహసింపన్. ౪౦౭

క. నాలుగువందలపదునొకఁ, డాలకి కల్పించుగాథ లన్నియు నమ్మున్
బాలిశుఁడు దైవమా వినఁ, డేలా నామాట లని వహించును వికృతిన్. ౪౦౮

గీ. నాల్గువందలపండ్రెండు నాఁడు కాళి, దాసునకు భోజునకు వారతరుణి యొకతె
యుండెనని దానిఁ గూర్చి వ్రాయుదురు గ్రంథ, ములన హా యని దుఃఖించి ముదుఁగు వెట్టె.

గీ. నాల్గువందలపదుమూఁడు నన్నపార్యుఁ, డిల్లుగాల్పించె భీముఁ బ్యాకృతి నడంచెఁ
దనకు గౌరవహానియం చని వచింత్రు, పాత్రముల వ్రాయుఁడు రటంచుఁ బొగులు నేని

గీ. నాల్గువందలపదునాల్గు పగను బెద్ది, భట్టు వ్యాఖ్యానమొనరించి ప్రతిభ తండ్రి
కిచ్చెనని చూచినప్లై యిసీ జగంబు, మూర్ఖవాక్యంబులకు మోసమును భజింప. ౪౧౪

గీ. నాల్గువందలపదునైదు న్యాయమాఁడుఁ, గవుల మాటలు మోసినఁ గవు లగుదురు
బహుకపీంద్రుల భరియించువారు కవు ల, గుటకు నాలోచనం చేలొకో యటంచు.

గీ. నాల్గువందలపదునాఱు నాకవిత్వ, మిందుఁ దప్పులువట్టుఁడం చిచ్చి చెత్త
పోత్త మందిది తప్పన్న బుస్సుమనుచుఁ, బడుచుఁదనమును జూపునవ్వాని దగును.

గీ. నాల్గువందలపదునేడు నలుగురైదు, గురు యథామతి బాగని జరపిపుచ్చ
వారు మెచ్చిరి యోగ్యతాపత్ర మిచ్చి, రనుచుఁ బొంగెదు దుష్కవి నావహించు.

శా. నన్నూఱుం బదునెన్మిదో గవులలో నంగల్గుసన్మార్గముల్
కున్నం జేయఁగలేక మిన్నకయె తాఁ గూర్చుండఁ డన్నింటికిం
దన్నే చూడు మటంచుఁ దప్పుకవితల్ తండోపతండంబు లా
త్మన్నం బొందఁగఁ జేయుఁ బెద్దలకుఁ జూపం డాత్మగర్వంబునన్. ౪౧౮

క. నన్నూఱుం బదితొమ్మిది, పిన్నలు కవులనుని లేచి పెద్దలపోలెం
దిన్నగ నెఱుఁగక నేరక, చిన్నతన మ్మెఱుఁగలేక చిందులు ద్రొక్కన్. ౪౧౯

గీ. నాల్గువందలయిరువది నయవిహీనుఁ, డుచితమెఱుఁగక లక్ష్మీశుఁ డుర్విజాము
నోహరుం డని నందనూనుండు రాఘు, వుండనుచు వ్రాయుఁ గృతుల దుర్బుద్ధికతన.

క. నన్నూటిరువదియొక్కటిఁ, దన్నెఱుఁగని గర్వగరిమ దర్పకబాధల్
వెన్నునకు లక్ష్మికిని గలుఁ, గన్న గ్రంథములు ప్రబంధగతులం గుకవుల్. ౪౨౧

క. నన్నూటిరువదిరెండున, సున్నితమెఱుఁగని కుకవి వచోవైరస్యం
బౌన్నత్యమంచ ననుమయు, సన్నిహితము సేయుఁ గవితఁ జప్పని గాథల్. ౪౨౨

సీ. నన్నూటయిరువదినాల్గింటి కొక్కటి తమ్ముఁ వయా వెట్టి తనరుచుండుఁ
గోకిలపైఁ బూని కుముదమిత్రుని కట్టి గాలికి నెగఁబడి కంతుఁ గందఁ
బలికి చిలుకపయిఁ బండులుగొలికె యుపాలంభ మని పరవశతఁ బ్రేలఁ
జేసి తనవికారచేష్టలు విరహుల పైఁ బెట్టి కుకవి విద్వద్వరేణ్య
గర్హితముగ నల్పగాథలలోఁ గూడ, విరసవిరచనంబు విశదపఱిచి
నవ్వఁబడును మూర్ఖు నామాటవినఁ డని, మానసికవిచారమూని నవ్వుడు. ౪౨౩

గీ. నాల్గువందలయిరువదినాల్గు చెల్లఁ, దరుణమునఁ బట్టినాడుల తలఁపులేక
మొట్టమొదట నష్టాదశమును బురాది, వర్ణనము సేయ మిగత చెప్ప నయి యున్న.

శా. నన్నూటిర్వదియైదగుం గుకవి దానంబందు రాధేయు వి
ద్యన్నన్నయ్యను గాంతిఁ జంద్రుని సత్యంబందుఁ గౌంతేయుఁగా
వన్నెల్చి స్నెలపద్య మొక్కటిని జెప్పన్ దాత యుష్పాంగి వీఁ
డన్నట్లింతటివాఁడనౌదు నని విద్యంబిచ్చి లాలించినన్. ౪౨౫

శా. నన్నూటిర్వదియాఱగుం గుకవి హీనప్రాభవున్ సర్వభూ
భృన్నాథుండ వశేషరాజమకుటశ్రేణీమణీమండలీ
ద్యన్నీరాజితపాదపద్ముఁడవు నాఁ డబ్బిబ్బుగా నిక్కి యి
చ్చు న్నాలు గ్గవి కాతఁ డేమిగని యంచు న్నవ్వ నావెట్టికిన్. ౪౨౬

శా. నన్నూటర్వదియేడగుం గుధని చెంతం దుష్కవుల్ నిచ్చలుం
జిన్నంబో చిఱురో గ్రహించుచును నిచ్చెం గంధమాతంగసం
పన్నంబౌ నమితార్థమంచుఁ బొగడన్ వారెట్టురా వచ్చు నిం
ట న్నారీమణిఁ జూడఁ దేటపడు బండారంబు సర్వంబు నాన్. ౪౨౭

శా. నన్నూటిర్వదియెన్మిదింటఁ గవి కాంతావర్ణనాసంగతిం
గన్నుం గాలును గేలు మోము కచముం గంఠంబు నొండేమి యె
ల్ల న్నీచంబుగ వస్త్రహీననటు లల్పంబైన శంకింప కె
న్నెన్నో రీతుల వ్రాయు సాహసము గాదే యంచు ఖేదించినన్. ౪౨౮

శా. నన్నూటిర్వదితొమ్మిదౌ కవి సతిం గన్నెత్తి వీక్షింప కి
ట్లున్న న్భావ మదెట్టులైన రుచిగాకున్నంచు నూహింప కుం
డు న్నీలాభ్రము కొండపై గగనముండుం గ్రింద ద్వీపంబు మీఁ
ద న్నాగం బెగఁబ్రాఁకునంచు నతివింతల్ వ్రాయున ద్దెంచినన్. ౪౨౯

క. నాలుగువందలముప్పది, బాలురకుం జదువుచెప్ప బడియొజ్జలకున్
నాలుగుబడులున్ గణితము, చాలఁగ రావనుచు వెట్టి సంతాపింపన్. ౪౩౦

క. నన్నూటముప్పదియునొక, టన్నది నెగడును గురుఁడు పదార్థ మెఱుఁగకే
చిన్నలఁ జదివించునురా, యెన్నఁడుఁ బుస్తకము ముట్టఁడే యనిపలుకన్. ౪౩౧

క. నన్నూటముప్పదియు రెం, డన్నది యొకవెట్టి యొజ్జ యమరము చెప్పం
దిన్నెల బడులం బాలుర, కు నొన్నెరెటుతిరుగు ననుచుఁ గుందెడుచక్కిన్. ౪౩౨

క. నన్నూటముప్పదియుమూ, ట న్నిసువుల క్షరమెడపన్ గీర్వాణో
క్తి స్నేర్పుదు రయవారిక్క, తిన్నఁగఁ దెలియని వటంచుఁ దికమకనొందున్. ౪౩౩

గీ. నాల్గువందలముప్పదినాల్గు బోధ, నమ్మ సరిలేక బాలుఁ డజ్ఞానమునను
బడికిఁ బోకున్న గంజిగావడులు వేసి, మోసికొని పోదురని దుఃఖమును వహించు.

క. నన్నూటముప్పదేనది, గున్నఁడు చదువఁడని గోడకుర్చీ వేయిం
పన్నప్పుడుఁ దలకెక్కని, తెన్నున సెప్పఁదగదంచుఁ డివురుం దిట్టన్. ౪౩౫

క. నన్నూటముప్పదాఱగు, చున్నది చెప్పినదిలేక యూరక కొట్టం
జిన్నలు పంతులుఁ గొమ్మకుఁ, దిన్నఁగ వ్రేలాడఁదీయుతివురుం గనినన్. ౪౩౬

క. నన్నూటముప్పదేడగు, నెన్నాళ్లు పఠింప మెదటికెక్కక విసుగం
గన్నాలికోపమున గురుఁ, డన్నా కోదండమెత్తురా యనిపగవన్. ౪౩౭

క. నన్నూటముప్పదెనిమిది, టన్నిలునవి యాటవిడుపుదబ్బులకై యే
పున్నమ యమావసనును గా, కున్నను సెలవిచ్చు నొజ్జయూహల నెన్నన్. ౪౩౮

గీ. నాల్గువందలముప్పదినాల్గు మీఁద, నైదవది వెట్టి యక్షరాభ్యాస మనుచు
గిలుకలంచును సొమ్ములు గిలుబులాడు, కొందు రిసుమంత చెప్పరు కొండొకలకు.

క. నన్నూటనలువదింటను, జిన్నంబోవుచును నిల్చి సీకంటం బం
చున్నడిచె మణుఁగునాలిక, యన్నాఁ డని చనువురీతి యారయుచోఁ బన్. ౪౪౦

క. నన్నూటనలువదొక్కటి, యున్నది బడిపంతులగుబ యతిసులభం బం
చు న్నిసుఁగులతో నఱచుచు, నున్నంగని యొజ్జనవ్వు నొక వెట్టియగున్. ౪౪౧

క. నన్నూటనలువదియు రెం, ట న్నరు లవ్వాని కేమిటంగొదవగు నే
తిన్నెనొ బడిపెట్టు నటం, చున్నిరసన నొజ్జతనముఁ జూచిన నిలుచున్. ౪౪౨

క. నన్నూటనలువదియుమూఁ, డన్నది నాఁటికిని నేఁటి కావిధమున నే
యున్నదిరా పంతులుతన, మన్న మనోవ్యాధి విబుధుసంటినఁ దోఁచున్. ౪౪౩

గీ. నాల్గువందలనలువదినాల్గు గుంట, యోనమాల్ వ్రాయురా యని యొక్కకేక
పెట్టి తగవర్లతో నూరిపెత్తనంబు, నడపుగురువులఁ గని పెద్దనవ్వు పెట్టె. ౪౪౪

క. నన్నూటనలువదేనగు, నన్నిగురుధిక్కృతికి జనంబులు నిందిం
పన్నిలవుచేసి విడిచిన, యన్నిరసగర్వవిఖ్యాతి యనియరయుండా. ౪౪౫

క. నన్నూటనలువదాఱగు, తిన్నెలపై బడుల యొజ్జ తేరి హరికథా
భ్యున్నతిఁ బాటలుఁ బద్దెము, ల న్నిలుకడ మాలి బిడ్డలను విడునేనిన్. ౪౪౬

క. నన్నూటనలువదేడగు, చున్నది హరికథలు చెప్ప చొగి గంతులిడన్
మిన్నందు నాట్యశాస్త్రము, ను న్నవకవనంబు దనకునుం దొరకెననన్. ౪౪౭

క. నన్నూటనలువదెనిమిద, గున్నాటకసంఘములను గొన్నాళ్లున్నం
తన్నేన నాటకము వ్రా, యన్నిపుణుఁడ ననుభవమున ననునజ్ఞానికిన్. ౪౪౮

గీ. సాల్గొపంచలవలువపడిసాల్గొనైను, వెట్టి యొసలారు దేవకీవిభుఁడు నశర
భుజంగం రాధామనోభిరాముండు రాముఁ, డనెడువేత్తిలు పండితు లైనకడల. ౪౪౯

క. నన్నూటేఁబదిలో వ్రా, యన్నేరఁడు కొసల ధథల నరయంజాలం
డెన్నుక రా త్రిందేటికి, సున్నలు రెండేల యనుచు శూన్యహృదయతన్. ౪౫౦

శా. నన్నూటేఁబదియొక్కటిం జడుఁడు మానం బెట్ట నేమయ్యె నీ
సున్నల్ రేఖలు చేతఁగావొ పనిమాల్పుచున్ వ్యర్థవాదం బటం
చున్నీ వీడి లిఖింతు నంచిడు విసంధుల్ దుష్పదగ్రాసముల్
గొన్నంబోఁ డిది చేతనైన షనియో సీయుంచుఁ దానవ్వెదున్. ౪౫౧

క. నన్నూటేఁబదిరెండగు, చున్నది యెవ్వనికి వెట్టు బహువిధములు
దున్న నదియెల్ల లోకుల, కు న్నేర్పెడునట్లు సభల గోడొనరింపన్ ౪౫౨

శా. నన్నూటేఁబదిమూఁడగుం గుకవి గంటం బాసఁ జేఁబూని చే
దున్నీవింద్రుఁడ వెందు నన్నిటఁ గుబేరున్నింతు వం చర్థి పో
నిన్నేవ్వారిటు పిల్చి రంచుఁ బలుకన్నీమీఁద నేనిప్పుడే
సున్నబ్బాఁడిడి పద్దెనుల్లైన నటంచున్నించి వాయాడినన్. ౪౫౩

శా. నన్నూటేఁబదినాల్గు లోభి కవికిం దమ్మంబు ధర్మంబు చే
యన్నేరం డది దోషమం చనఁగుఁ బద్యంబొక్కటిం జెప్పినన్
నన్నేరా విషమాక్షరంబు లిడి మన్నంజాడపం చీసడిం
చు న్నేర్పాఁ గద తప్పకోలుఁదనముంచున్నవ్వు నావెట్టియా. ౪౫౪

శా. నన్నూటేఁబదియైదు తొల్లిన్నృపులం బాండిత్యవైదగ్ధ్యసం
పన్నుండే చని కోరువాఁ డతనికిన్ మన్నించి కావ్యంబు లీ
యన్నిర్వాహకమాచునుండొ నిపు డోయన్ సర్వులుం గోరువం
బన్నంబు ల్వాఱుప న్మగించుకొని రావ్యాపాగమం చెన్నినన్. ౪౫౫

శా. నన్నూటేఁబదియాఱగున్ ధని కవి న్నారీతినే కష్టివై
వన్నికీగతి పట్టివంచుఁ గవివైన న్మప్పియా పాన్మనన్
విన్నంబాటునఁ బోవుచున్ హరిహరీ విద్యాంసు నీకాలమం
దున్నిర్మించితి వేల యంచడలు చోఁ దోతెంచు వెట్టింగనన్. ౪౫౬

శా. నన్నూటేఁబదియేడగుం జగతిలోన న్మాను నల్లుండు నా
కెన్నండున్ బహుమానమీయ వని దౌహిత్రు న్విచారింప వం
చున్నీకూఁతున కంగదంబు లిడవంచుం బెట్టు కష్టంబు ల
ల్కన్నానాఁటికి బెట్టు పట్టుదలలుం గయ్యంబులై మించినన్. ౪౫౭

శా. నన్నూ టేఁబదియొన్మిదౌ సతతము న్నాకేమి యు న్నామ మూఁ
డున్నన్ లాంఛనముల్ త్యజింపఁ దగవె ట్లోపరో జనుల్ నవ్వరా
నన్నుం బిల్వఁడు రూక కోక యనఁ దన్యాశ్రయ్యం బటంచు న్సదా
యెన్నోరీతు నల్లుఁ డెప్పుడును గర్హింపం గనుంగొన్నచోన్. ౪౫౮

శా. నన్నూ టేఁబదితొమ్మిదౌ జగతిలోనం గల్గునాచారముల్
సన్నంబౌ నిఁక నల్లుఁడన్న పదమే స్వారస్యహీనం బగున్
చన్నుం బట్టి యకీర్తి నాకగునె పూనం బొమ్మటన్నట్లు చె
ట్టు న్నానావిధబాధ లల్లుఁడని యెప్డు న్మత్త్రి చింతించినన్. ౪౫౯

శా. నన్నూటర్వది నేను గాశికరుగం గా నుంటి శీఘ్రంబుగా
నిన్నూ, అంపుఁడు మంచితోడుగల దీరేని న్సరే నేఁటితో
నన్నున్ విస్మృతినొందుఁ డాత్మజను మీనారాయణుం బంపి మీ
రెన్నండేఁ గొనిపొండు మానుఁ డని యేమేమేని రక్షించినన్. ౪౬౦

క. నన్నూటర్వదియొక్కటి, గున్నెనిదివఱకు నల్లుగుణము లవెల్లం
జిన్న యొకపాత్ర మమరిచి, యు న్నేఁడిటుఁ బల్కు దాని యుచ్ఛ్రాయ మహఁగన్.

శా. నన్నూటర్వదిరెండగు న్నరులలో నానావిధంబై వచిం
ప న్నల్వు ర్వనిలేనిపాట యుడికింపం గింకచేఁ దిట్టుటన్
సున్నం బంచన నూదినా కల మనన్ సోలన్న నందేమి యో
తన్నన్నట్లు స్వనీచకార్యస్మృతిచేతం గొంత ఉల్లాడినన్. ౪౬౨

శా. నన్నూటర్వదిమూఁడగుం బలుకుచో నానావిధాభ్యాసముల్
విన్నావా మఱియేమి కావునను గోవిందా కుడా నేను జె
ప్పన్నీకర్థముగాదె చూడు మిదిగో బాగున్నదా యోయి వ
చ్చిన్నీ దైవముమేలుచేయు నగునా చెప్పండు నా నెల్లెడన్. ౪౬౩

సీ. నన్నూటయఱువదినాలుగగును దురభ్యాసముల్ నరులు జిహ్వాతుదగఱచి
కొనుట మీసంబులు గొఱుకుట యెడనుచేవాసనచూచుట వాతెఱ యుగి
లించుట గోరులు లీలగాఁ బంటనొక్కుట గోళ్లు మీటుట కూరుచుండి
పాదమాడించుట పలుమాఱుచంకలోఁ దొడలోనఁ జేపెట్టి పుడికికొనుట
బుజమెగురవేఁత కన్నుగిర్పుటయు మిటక, రించుటయు గొంతుకను సవరించుకొనుట
ముక్కునొక్కులు చిటికెలు ముక్కుటయును, గఱము చెవినిడి త్రిప్పుట గఱచుటయును

శా. నన్నూటర్వదియైదగుం దెలివి భగ్నం బయ్యు వాక్శుద్ధి యు
త్సన్నం బయ్యు మనస్సు నిల్వకయు మంత్రంబుం బఠింపన్ వనా

సన్న్యాసము చేపట సాత్త్వికుల రక్షల్గట్టి సుఖించు మా
ద నేత్రంబులు కంజసంబు లివ నేతఁ ద్రిప్పిఁ దాఁ జెప్పఁబోన్.

శా. నన్నాటర్వదియారగు స్వప్నములోనం గల్గు వేర్వేళ్లకుల్
పొన్ని స్వీకరించిన రాగి భస్మముగ సేయన్లేరఁ గావింపఁగా
మున్నెబంగరు సేయవచ్చునని కొంపల్గూల్చి గా సర్వమున్
సన్న్యాసుల్గాన నేడ్చువారి ముఖవాసన్మూర్తి యా వెఱ్ఱికిన్.

శా. నన్నాటర్వదియేడుగా వఱలు బంగారుం బ్రకల్పించు వా
రున్నారా సుతరాము నమ్మకపు మనస్సాహం లేకపోలేదు వా
రున్నారంచును విశ్వసించు నెపుడే నొక్కండు తద్రీతి సౌ
ఖ్యౌన్నత్యమ్మును గన్నవానిఁ గన కాకాంక్షించుచు న్వెఱ్ఱిగాన్.

శా. నన్నాటర్వదియెన్మిదై చను సువర్ణప్రక్రియ ల్గల్గుచో
సన్న్యాసుల్మిముఁ జేరనేల యెపుడే సంసారిసావాస మే
లన్నం బాములఁబట్టు రూప్యములఁ జేయన్లేరో వాఁ డెట్టివిం
గొన్నం జేతను నిల్వ వర్ల్లిసటలో కుట్యాంపఁ గాంక్షింత్రసన్.

క. నన్నాటర్వదిలో మ్మిద, గున్నికోగంబు రాళ్ళకున్మొక్కినఁ బో
వన్నేరదు దరగాకడ, కున్నడుపుమటంచుఁ జెప్ప గురునమ్మినచోన్.

క. నన్నాటడెబ్బనగుఁ దా, నున్నది యని నమ్మి చేయు నొకయుప్పుం జే
కొన్నదితే దని తెలఁపక, యున్నది ముందనుచు వెఱ్ఱి నూఁగాడంగన్

క. నన్నాటడెబ్బరొకటగుఁ, బన్నగములు గఱవ నరుల బ్రదికింతు నన
గొన్నారె వారిమాటల, నున్న స్సత్యంబు వినుతురో బుధులనఁ డేన్

క. నన్నాటడెబ్బదియురెం, డన్నది జ్ఞానోపదేశ మని యజ్ఞానుల్
కన్నియల మోసపుచ్చుటఁ, గన్న న్నిన్నకయ యుండుఘను నలమిక్

క నన్నాటడెబ్బదియుమూఁ, డున్నది వంచనకుపేర సుద్రిక్తముగా
నెన్నివిధంబులఁ జెప్పిన, నున్నానని తోఁచు మగినుకుండఁగ నెంచ

గీ. నాల్గువందలడెబ్బదినాల్గవర్త, కమునఁ గ్రయవిక్రయంబులఁ గలుగుతే
కలను గొల్తలమోసము ల్గలగలపులు, మాటమెలఁకువలును నిండు మా

క. నన్నాటడెబ్బదేనుగ, మున్నుం బెడ్డలును గలిపి మంచి వటంచుం
గన్నులుగట్టు బేహారుల, సన్నిధి నెల్లపుడు నిలుచు సాధారణమై.

క. నన్నాటడెబ్బదాఱగు, చున్నది యొకదానిఁ జూపి యొక టిచ్చుటల
నన్నరుల కెఱుకపడకుం, డన్నేర్పున మోసగించునటనలయందున్.

క. నన్నూటడెబ్బదేడగుఁ, గొన్నస్వామ వంచిదిగను గొనిపోయినయం
తన్నీచుకంపుగొట్టెడు, విన్నసువుస సరకులమ్ము జేరుల నేర్పల్. ౪౭౭

క. నన్నూటడెబ్బదెనిమిది, యన్నది మన వాన్నఁబోవ నడవియుఁ గొనఁబో
వన్నీరసంపుఁ గొఱవిదను, నన్నట్టులు చేయుం సెట్టి వ్యాప్తతి యయ్యెన్. ౪౭౮

క. నన్నూటడెబ్బదికిఁ బయి, నన్నవపరిమితపు శాస్త్రి నష్టము నష్టం
బున్నను మీఁకిత్తు నటం, చు న్నిజభావమున కెచ్చుచొప్పున నమ్మన్. ౪౭౯

క. నాలుగువందలయెనుబది, కోలం గొను నమ్ము దాని గుండెత్తునకున్
వ్రాలఁగఁ బ్రన్నకోలం గొన, గోలను మనకమ్మ బోడకోలబేరంబున్. ౪౮౦

క. నన్నూటెనుబదియొక్కటి, నిన్న నె వచ్చినది సరకు నీకొఱకై నేఁ
డెన్నుల చూచెద వాడుక, యున్నస్వాము పరుల కమ్మనోప నటన్నన్. ౪౮౧

క. నన్నూటెనుబదిరెండగుఁ, గొన్న వెలకే యమ్ముమంటిఁ గ్రొత్తసరకు రా
నున్నది స్థలసంకోచం, బన్నిఁగొనుం బనుచు శెట్టి యగ్గువ నొసఁగెన్. ౪౮౨

క. నన్నూటెనుబదిమూఁడగు, చున్నది పెస లడుగ నంచియుఁలవలు గలవం
చున్నానె యడుగ నాముద, మున్న దిటంచును వచించు యుక్తులయందున్. ౪౮౩

క. నన్నూటెనుబదినాలుగు, సొన్నారయు ముచ్చె సాలె సారిది స్వకృతులం
దున్నెఱపు మోసకృత్యము, లన్నానాగతులఁ జూడ లక్ష్యం బబ్బున్. ౪౮౪

క. నన్నూటెనుబదియైదునఁ, బొన్నునఁ బిత్తళియు రాగి పొదగుబలో నా
విన్నాణంబులు విశదమ. గు న్నరులకు లక్కఁ గెడగొడవలు విన్నన్. ౪౮౫

క. నన్నూటెనుబదియాఱగు, చున్నది మనమిచ్చినట్టి సున్నిధ్రుఁడో
లన్నాఁచికొనుట యొట్టులు, మున్నను మాదిగలు పెట్టి మాటుటగనినన్. ౪౮౬

క. నన్నూటెనుబదియేడగు, నన్నవిపక్త్రములు సేయ సంచకరం బీ
యన్నెసి తెచ్చి దుష్పటి, కన్నులు సాగిఁదు పులుముకాలంబునకున్. ౪౮౭

క. నన్నూటెనుబదియెనిమిది, మున్నె యొఱఁగియును మోసపోయిన జనమీ
యన్నివిధంబుల పనివాం. డ్రన్నెరిచినట్టివారు ప్రహసింపంగన్. ౪౮౮

క. నన్నూటెనుబదితొమ్మిది, పన్నగఁ బైగతులఁ బరుల వంచించుటగా
కెన్నితెఱంగులో యిలలో, నున్నవి తముదామె మోస మొనరించుకొనన్. ౪౮౯

క. నన్నూటతొంబదియగుం, గన్నులు గలిగియును నంధుగతి నటియింపం
గన్నడవఁగలిగి యవిటి న, టన్నన్ ధనకాంక్షఁ బొట్టకై లోకమునన్. ౪౯౦

క. నన్నూటతొంబదియునొక, టన్నది కాసునకుఁ బాను నఱుతం దాల్పన్
మన్నెత్తి నోటఁగొట్టుకొ, నన్నెత్తిని గోతు లిడికొన న్నిగ్గఁడిరై. ౪౯౧

క. నన్నూటతొంబదియు రెం, డన్నది ముండ్లపయిఁ బండి యాదలఁ గుంప
ల్లన్నిలిపికొనుచు డబ్బున, కున్న రులాడఁబడుట తెలిసికొనఁబడు నెందుల్. ౯౨

క. నన్నూటతొంబదియం మూఁ, డన్నది తల యిసుకలోన నడఁచికొనుట మీఁ
దన్ని ష్పాలప్రాయివెట్టుట, యెన్నియు లాడితెండు కడుపు హేతువున నగుల్. ౯౩

గీ. నాల్గువందలతొంబదినాల్గు వెట్టి, తిండిలేకున్న నొకమూలఁ దెండి చావ
కంగనయుఁ దాను వెలువడి యంగములకు, సూత్రపాషాణబంధనాపాత్రునొందు. ౯౪

క. నన్నూటతొంబదైదిటఁ, దిన్న నియంగములు విడిచి తికముకగా ని
ల్చి నాలుక శూలముగ్రు. చ్చి న్నిడుపగు కత్తిఁ గుక్షిఁ జొనుపుకొను శివా. ౯౫

క. నన్నూటతొంబదాఱిట, నెన్నెన్నియు బాళ్ల క్రింగు నేదుశలంబుల్
ది న్నేత్రంబుల నూదులి, డు న్నాసామార్గమునఁ నిడుకొనున్నేకుల్. ౯౬

క. నన్నూటతొంబదేడగు, మన్నది యాచనకు నాశ కొకయం తనితే
కున్నను దరిద్ర స్థితి సం, పన్నన కెఱుకపడకున్నప్పున జగతిల్. ౯౭

క. నన్నూటతొంబదెనిమిది, యిన్నెతి యాచనకుఁ గాక యేసిద్ధుఁడ నం
చున్నఖిలవస్తువులుఁ దిను, చు న్నగరములందు సభలఁ జొచ్చునరులదొ. ౯౮

క. ఏకోనపంచశతమగు, నేకారుట ధనికుఁ గాంచి యీరస మెత్త
న్నాకింత యీయఁ డడిగిన, నేకృతి కదుగక యొసంగు నీతం డనినల్. ౯౯

క. ఏనూటపాలుచు లబ్ధుం, డీనేరం దదుదెవులున నెత్తి నవరుచుల్
దానైఁ దినం జాలఁడు, వీనికి నర్థికిని గలదె భేద మ్మనుచుల్. ౧౦౦

ఇది పంచమశతకము.

షష్ఠశతకము.

గీ. అయిదువందలయొక్కటి యఖిలరోగ, ములకు నొక్కటియే మందు మూలికాన్వి
తంబు సిద్ధోపదిష్టంబు తడయ మించు, వేగిరింపుఁ డటం చనువైద్యవెట్టి. ౧౦౧

గీ. అయిదువందలరెండు దివ్యౌషధంబు, రాజ్యమును నిల్పె నిది యొకరాజునకును
బుత్త్రుఁ డుద్భవమయ్యె నపుంసకులకు, వంధ్యలకు సేవ్యమను వెట్టివైద్యునందు. ౧౦౨

గీ. అయిదువందలమూఁడు మాయౌషధంబు, వెల సరస మొక్క నెలదిని ఫలములేక
పోయినను మందుఁ బంపించివేయుఁ డిచ్చి, పంపెదము మీధనం బనువైద్యవెట్టి. ౧౦౩

గీ. అయిదువందలనాలు గీయమృతతుల్య, సిద్ధసంకల్ప మేమియుఁ జేయు దెంత
చిన్న రుచ్యము పిల్లలు దీనివాడి, హాయిగాంతు రనియెడు సూధార్థ మగును. ౧౦౪

గీ. అయిదువందలయైదు వంటౌషధంబు, నాఱువత్సరములక్రింద నూజివీడు
ప్రభువుచేయించె నేనుసంగ్రహముచేసి, నాఁడనని నల్లమట్టియుండల నొసంగ. ౫౦౫

గీ. అయిదువందలయాఱు నూయనూర్యతాల, చేతఁ జేయించినారు మాజేటివారు
డబ్బుకన్న రీతిని మాకడనును దెచ్చి, నాఁడె నన నెత్తుతాయి మందమతి గొనిన.

గీ. అయిదువందలయేడిది యష్టమూర్తి, యొక్కమూలను గోసిన నొక్కరోగ
మునపు మందని యెనిమిదిమూల లున్న, రంగుతాలిని జూపునార్భటము నమ్మ. ౫౦౭

గీ. అయిదువందలయెనిమిది యడుగడుగున, కొక్కశ్లోకంబు చదువుచు నూబిలోనఁ
బానకము గల్పి యమ్మి తుపాకివ్రేటు, నకును దొరకని వైద్యువంచనకుఁ బట్టు. ౫౦౮

గీ. అయిదువందలతొమ్మిది యధికనాశ్ర, యించి నీమూలమునను జీవించువాఁడఁ
గాగితము వ్రాసియిమ్మనఁ గాలఁదన్న, కగుఁగదా యని యట్లిచ్చు నతనిఁబట్టు. ౫౦౯

గీ. అయిదువందలపదియగు నష్టదీయ, మాతులులు వాగ్భటుని మేనమామకొడుకు
లకును మిత్రులు నాఁటిలోలంబరాజు, నాకు సాక్షాత్తు తాత యన్రజ్జులాడ. ౫౧౦

గీ. అయిదువందలపదునొకండగును వైద్యు, నిరుగుపొరుగుల వసియించు హేతువునను
వేత్త నని విఱ్ఱవీఁగుచుఁ బేరులమ్మి, పొట్టపోసికొనంజాచు పురుషునంటి. ౫౧౧

గీ. అయిదువందలపండ్రెంట వ్యాధిగుర్తు, పట్టఁజాలఁడు మాత్రకుఁ బాళి మెఱుఁగఁ
డెఱుఁగఁడు విఱుగుడులు దీని కెంతసేవ, టంచు బలురోగముఁ గుదుర్ప నడ్డువచ్చు

గీ. అయిదువందపదుమూఁడు హానికరము, లైన నాభిని ఖర్జూరమనుచుఁ బసువు
కొమ్ము రీతిని బాషాణము మ్మదించి, యొకరనిద్దఱఁ జంపి వైద్యుఁ డగునేని. ౫౧౩

గీ. అయిదువందలపదునాలుగగును శిష్యు, గొట్టముం దెమ్మనెడు వైద్యకోవిదుండు
మాసల శతమారియు సహస్రమారి యగుచు, శవానునకుఁ గొంత చేయూఁత సల్పనేని

గీ. అయిదువందలపదునైదునందు వైద్యు, నార్త లడిగెద రేరోగ మనుచుఁ గాఁక
దారుణము తగ్గుటసుఁ గాను దరుణభాస్క, రమ్ముఁ జేర్పుఁడటంచుఁ జిత్రమ్ముగాఁ

గీ. అయిదువందలపదునాఱునందు రోగి, నిన్నఁ గాఁకరకాయలు దిన్నకతన
శ్లేష్మకారకమయ్యెను శీతభేది, నల్లపొట్లమ్ము లిమ్మను నాటువైద్య. ౫౧౬

గీ. అయిదువందలపదునేడునందు వ్యాధి, దొరకువడ కోహటించు సందుగ నపథ్య
ములనుజేయుదు రెవరినేఁ బిలిచికొందు, తీయమందులు లేవని తిరుగఁబడిన. ౫౧౭

గీ. అయిదువందలపదునెన్మి దందఁజేసి, కొన్నచేతులు చాలించికొన్నపిదప
నేనుజేపట్టి యొకమాత్రలోనె లేవఁ, దీసినాఁడ నటంచును దెల్పుచోట. ౫౧౮

గీ. అయిదువందలపందొమ్మి దల్పరోగ, మైనఁ బెద్దగఁ జెప్పి నే నౌషధంబు
చేయువలయును దెమ్మని చిల్లరగను, దినదినంబును గడియించు తెరువునందు. ౫౧౯

గీ. అయిదువందలయిరువది యగును దీని, కెంతసే పింతలోనఁ దగ్గింతు దోమ
పంచితంబును దెచ్చెదఁ బట్టి రాక, యిండనుచు గుంజుకొనిన వైద్యుండుధనము. ౫౨౦

క. ఏనూటిర్వదియొక్కటి, దీనికి భయపడకుఁ డేను దెలిసితిఁ గిటు కి
ద్దానికిని మందుఁ జేసెద, మానినపిద పిండు రండు మాపటి కనినన్. ౫౨౧

శా. ఏనూటిర్వదిరెండగుం బెరటిచెట్టెన్నందు మందౌనె నే
న్నేనా ప్రక్కనె పెద్దపేరుగలవానిం బిల్చినా రారయం
చానాఁడే యనుకొంటిఁ జూచితిర నాహస్తంబు మందెంత యే
గానింజేయదు చేతినాడె పది ముఖ్యంబంచు బేరంబిడన్. ౫౨౨

శా. ఏనూటిర్వదిమూఁడు డాంభికులు మి మ్మేమార్చి రీవ్యాధికై
యేనాఁడో యొనరించి దాఁచినవి దా మింతైనఁ జేయంగలే
వానాఁ డప్పుడె నూటి వేయఁదగు వైద్యంబన్న సామాన్యమా
నేనీమాడకె మేడగట్టెదనె పోనిం డంచు వంచించినన్. ౫౨౩

శా. ఏనూటిర్వదినాలుగౌ వలదు నేనిచ్చోటికి న్రాను పొం
డే నాబోఁటియె నాకుఁ జిక్కఁగలఁ డేనిన్నాళ్లుగా నుండినన్
నేనెట్టిండనొ కొంత చూచినను దానేరాఁడె మిమ్మంపుటల్
నేనేదో పనిమీఁద బోయితి ననుండీ యంచు భాషించినన్. ౫౨౪

గీ. అయిదువందలయిరువదియైదు సంచి, కట్టునకు శాపమున్నది గడియగడియ
కెల్లచోటికిఁ బోఁగూడ దెల్లిపత్తు, నవసరంబైన రాత్రిరం డనుచుఁ బలుక. ౫౨౫

గీ. అయిదువందలయిరువదియాఱు రేపు, సంతలోన గ్రంధ్యాణపుసరకులు గొన
వలయు నేమైననిండు మీజ్వరమునకును, మందు కలువాన వైచితి నందు రేని. ౫౨౬

క. ఏనూటిర్వదియేడగు, మానాయన యాజ్ఞ, బేరమాడను బియ్యం
బీనాఁటి కుండు రాత్రిరి, నేనూరికిఁ బోదు నింట నీవలయు ననన్. ౫౨౭

క. ఏనూటిరువదియెనిమిది, యీ నాచేనూత్ర-యమృత-మగునది నిన్నన్
నేనూటి చేసి యుంచితిఁ, గానీ యది యొకరికొఅకుఁగా నని బొంకన్. ౫౨౮

క. ఏనూటిరువదితొమ్మిది, నేనందును గోపపడకు నీరసపడినా
వీనాతేహము దినరా, దా నీవే మీయఁగలవు-ధర్మమున కనున్. ౫౨౯

గీ. అయిదువందలముప్పది యన్నిరోగ, ములకు దీనినె లోనికిఁ బుచ్చుకొనిన
వజ్రదేహంబు గాదొకొ వట్టినోటఁ, దినిన నిర్బాధకం బని తెలుపు నపుడు. ౫౩౦

క. ఏనూటముప్పదొకటగుఁ, దానొక్కరి కీయవలయు దానిం దీర్పం
డీనేరఁడు నాసొమ్మని, పూని యొరునిదిట్టు నతనిపోఁడిమి యొందున్. ౫౩౧

గీ. అయిదువందలముప్పది యావలరెండు, వెలయు నొకవెత్తి తనతప్పు వెలికిఁదోఁప
కుండఁ గప్పుచు నొరుతప్పు లుఱక యెన్న, తీర్పరులఁ బట్టుకొని యతితీవ్రముగను

క. ఏనూటముప్పది[illegible]మూఁ, డౌను గురుండనఁగ లేక యభ్యాసముచేఁ
దానే తనంతవాఁ డగు, నానిపుణుండైన చోరునం దగుధృతికిన్. ౫౩౩

క. ఏనూటముప్పదియునా, ల్గౌ నెవ్వరిఁ జూడకుండ నతని కతండే
పో వేర్పు నంధకారము, లో నొక్కరుఁ డెఱుకలేని లోయలఁదువన్. ౫౩౪

క. ఏనూటముప్పదేనగు, నేనాఁటను బడులు లేవు హితగురువులు లే
రేనాఁట వినుమో నేర్పులు, స్తేనుం డతినిపుణుఁ డగుట తిలకించినచోన్. ౫౩౫

క. ఏనూటముప్పదారగు, నేనని యొరులకును జెప్పకే దొంగయుఁ దా
మానవుని పగిది మెలఁగును, నానావిధచౌర్యములజనము వంచింపన్. ౫౩౬

క. ఏనూటముప్పదేడగు, నేనిమిషమునందు దొంగ యేయింటికిఁ గ
న్నానం బోదును మఱిగు, మ్మాన న్వ్యాళ్ళద నటంచు మతియించు కొనన్. ౫౩౭

క. ఏనూటముప్పదెన్మిది, యౌ నొక్కనిమించి యొక్కహర్త వినోద
శ్రీ నెఱపి పట్టుపగలే, గానంబడ కెల్లవస్తుగణము హరింపన్. ౫౩౮

గీ. అయిదువందలముప్పది యైనవెనుక, తొమ్మిదగుఁ గన్నపుంగత్తి దొరకువఱక
యుండుకతమునఁ గన్నగాఁ డొక్కనాఁడు, గత్తి మఱవఁడటం చనుగాథ పుట్టె.

గీ. అయిదువందలనలువది యన్నియెడల, వెలయును బ్రదర్శనంబు లెవ్వాలనఁ జూప
దద్భుతంబుగ సంధిసేయంగ నొదుగు, కత్తి యిట్టిదటంచుఁ జిక్కకయ యేమొ.

క. ఏనూటనలువదొక్కటి, గా నేఁజూచితిని మద్దికాయవలెనె ము
క్కోనములు దేరఁ జివరను, జేనేఁడు బెత్తెఁ డగుఁగత్తి చిత్రంబన నా. ౫౪౧

క. ఏనూటనలువదియురెం, డౌ నొక్కఁడుఁ గత్తిఁజూడ కాలోచనపై
నానాగగనాపసనము, లానైపుణిఁ గట్టఁ జూచి తంచు వచింపన్. ౫౪౨

క. ఏనూటనలువదియుమూఁ, డౌ నూతనచోరుఁ డాయుధావాప్తికినై
మా నెఁడుబొగ్గులు చబ్బుల, తో నిశఁ గొలిమినిడిచనుఁ జతురత మెఱయన్.

క. ఏనూటనలువదియునా, ల్గౌ నలకమ్మరియు నుదయమైనం గని యొ
వ్వానికిఁ దెలియకయుండం, గా నొనరిచి యిడును రాత్రి కమటమున ననన్. ౫౪౪

క. ఏనూటనలువదైదగు, నేనెఱి నొరులెఱుఁగకుండ నీపనిచేయుం
దా నలకమ్మరి [illegible] యెవ, రేనిం దలఁతురొకో యనుచు నేడ్చెదు వెట్టెన్. ౫౪౫

గీ. అయిదువందలనలువదా ఱగును బెద్ద, పులియదిగో నన్న నిదిగో నీవలది తొంక
యనెడువారలెగాని యీయవని వాస్త, వంబు నరయ రటంచని పనరువెట్టె. ౫౪౬

గీ. అయిదువందలనలువదేడగునుదొంగ, తనము నలరాత్రి కడుఁ బ్రేమఁ దల్లిపోత
దటిని రక్షించు దొంగలతల్లి కేడ్వ, భయ మటంచన వీడ నపాయమునను. ౫౪౭

క. ఏనూటనలువదెనిమిది, యా నిసి నొకవీథికేగి యరసెడుచోఁ జే
బూనంగట్టిన నేడ్చుట, మాని కృశింపంగ వెఱ్ఱి మఱిఁగినయేనిన్. ౫౪౮

క. ఏనూటయేఁబదికినొక, టూనంబగు వెఱ్ఱి యెన్నియున్నను ధనమే
గాని స్పృశింపనిదొంగను, మానుగ సమయమది యొక్కమాఱు భజింపన్. ౫౪౯

గీ. అయిదువందలయేఁబది యగును జీఁక, టిని బరులయిండ్ల వెదకి పెట్టినది తీయు
చాడ్పునను సర్వమును గొని చప్పుడేమి, చేయకయ చనుచోరుని చిత్రచర్య. ౫౫౦

క. ఏనూటేఁబదియొక్కటి, యా నుద్యోగములు లేవొ యధికారము తే
దో నమలరాదొ పుల్లెలు, చీ నిసియం దర్థహరణచింతలు తెగడన్. ౫౫౧

క. ఏనూటేఁబదిరెండగు, నౌనో కాదో యటన్న యర్థంబునకై
నానాబాధలు చీఁకటి, లోనంబడి యేడ్చునే ప్రలోభము కలిమిన్. ౫౫౨

క. ఏనూటేఁబదిమూఁడగు, నానుం గనుదృష్టి యంజనాదికమున నం
ద్రైనను భటులకు దొరకక, పోనుండెవె మందులనుచు బోధించెడుచోన్. ౫౫౩

క. ఏనూటేఁబదినాల్గుం, గానెన్నదు రల్కవడెడు కాలంబునఁ గా
టూనినచోఁ గలయిసుమును, బానుపుపైఁ జల్లి స్వపితు వంచింతురనన్. ౫౫౪

క. ఏనూటేఁబదియైదగు, గానంబడినట్టి వస్తుకాండం బెల్లం
దానుగొని యెట్లుదాఁచునొ, యే నెఱి సొమ్మగునొ యంచు నెంచెడునేనిన్. ౫౫౫

క. ఏనూటేఁబదియాఱగు, మానిసి చడివట్టి గోడమాటున డాఁగం
బో న్నూతఁబడిన చోరుని, కానాఁడును బుద్ధిరామి కాశ్చర్యముగాన్. ౫౫౬

క. ఏనూటేఁబదియేడు ని, శానాథుఁడు గ్రుంక సర్వసాహసముల మా
ర్గానఁబడి "బడితివాద్యవి, ధానమున" న్నరులదోఁచు తస్కరుచర్యల్. ౫౫౭

క. ఏనూటేఁబదియెన్మిది, యానొకరిద్దఱను గ్రామమంతయు దు
ర్మానమానననిందవడు లో, కానం గ్రహచారమనుచుఁ గలఁగెడునేనిన్. ౫౫౮

క. ఏనూటేఁబదితొమ్మిది, యా నుత్సవములను బగటియందే ముచ్చుల్
మానుగఁ దిరుగుటఁ జూచియు, మానమి నిశ నట్టిపని ప్రమాదం బనుచున్. ౫౫౯

క. ఏనూటఱువదియా బరి, కానిం గొని బ్రమకు నానగండల బ్రదు కి
స్సీ నిందకు నిలయమ్మగుఁ, దానును దత్ఫలముకతనఁ దామని యగుటన్. ౫౬౦

క. ఏనూటఱువదియొక్కటి, యా నొక్కక నెలఁత యత్త పెట్టిననగల
న్నానమున నపహరించిన, మానిని నగలాత్మభర్త మఱుఁగుపఱచినన్. ౫౬౧

క. ఏనూటఱువదిరెండగు, జ్ఞానాపేతమగు శిశువు కాఱుంబున వి
జ్ఞానులు నగలందొడిగి య, ధీనము గావించిరేని తెక్కలిగమికిన్. ౫౬౨
క. ఏనూటఱువదిమూఁడగుఁ, బూనిక నొరుబిడ్డ ముద్దుముచ్చట లని దు
ర్మానసులు గొని యొడలంగల, వానిని హరియింప నర్థవాంఛానిరతిన్. ౫౬౩
క. ఏనూటఱ్వదినాల్గగు, మానిను లాకకొంద ఱెరవుమార్గము గాఁగన్
నానాభరణంబులు గొని, స్తేనులు హరియించి రనుచుఁ జెప్పిరయేనిన్. ౫౬౪
క. ఏనూటఱువదియైదగు, నేనాఁడును నెరవుదెచ్చి యిడికొను టది లే
దేని న్మర్యాదకు వెలి, తానో యెరవులవి బరువులన నెఱుఁగరొకో. ౫౬౫
గీ. అయిదువందలయఱువదియాఱు పగటి, చుక్క రేచుక్కలను బోలుచోరు లవని
మాటలనె మోసపుచ్చు కైలాటకాండ్రు, వర్తకులు వారిప్రక్కఁ బోవఁ గడువాని.
గీ. అయిదువందలయఱువదేడగుచు సూత్ర, ములును సంధులు నర్థసముచ్చయములు
బహుళపక్షాగమంబులుఁ స్వార్థపరత, లెన్న మ్రుచ్చిమి వ్యాకరణోన్నతిఁ గను.
క. ఏనూట ఱ్వదియెనిమిది, తానొక్కనియొద్ద నేర్చి తనకంటె గురున్
హీనునిగాఁ జెప్పుచుఁ బ్ర, జ్ఞానష్టిం దిరుగు మోసగానిం గలఁచున్. ౫౬౮
క. ఏనూటఱువదితొమ్మిది, గా నొక్కనిప్రక్క హంసకాకీయోపా
ఖ్యానముగ మెలఁగి కన్నులు, గానక భుక్తాలయంబు గర్హింపనగున్. ౫౬౯
గీ. అయిదువందలడెబ్బది యగును గురువు, గారు మర్మముచేసిరి కాంచి వెలికిఁ
దెల్పుచున్నాఁడ రండని తెలివిలేని, పనుల ధనమార్జనముచేయు పలుగువెత్తి. ౫౭౦
క. ఏనూటడెబ్బదొక్కటి, యహా నొక్కనిఁగూడి వృద్ధినంది యనిశమున్
వేనోళ్ల నతనిఁ బొగడచు, నేనూహాలు మార్చికొంటి నిపుడని తెగడన్. ౫౭౧
క. ఏనూటడెబ్బదియురెం, డౌ ననవసరమని విడువ నాచార్యుఁడు నే
నేనిపుణతఁ గనిపట్టితిఁ, గానియెడం జగతి లోటుగాదే యనినన్. ౫౭౨
గీ. అయిదువందలడెబ్బదినంటి మూఁడు, పొలుచుఁ గనువెత్తి నరు వెనుపోటుగాఁగ
దృష్టిదోషాఖ్య మది యెన్ని యేనితెఱఁగు, లగును గొన్నింటి వివరింప నవసరంబు.
క. ఏనూటడెబ్బదియునా, ల్గౌను సదాపరగృహముల నత్తాడుచుఁ ద
ద్ధేనువులనో మానవులనో, పూనికఁ గన్నెత్తిచూచి పోఁదలఁచు నెడన్. ౫౭౪
*గీ. అయిదువందలడెబ్బదియైదు కంటి, దెబ్బ తప్పినను గంటిదెబ్బ తప్ప
దనెడుసామెతగా విషమాత్ము లరసి, రేని జెడుఁ గొన్నివస్తువుల్ వృద్ధిలేక. ౫౭౫

* కంటిదెబ్బ=జాతిదెబ్బ-కంటిదెబ్బ—కన్నుదెబ్బ.

గీ. అయిదువందలడెబ్బదియేడు కంటి, కంపెఁ జేతాఁకు చెడ్డది గలదు పాదు
కాయ యొక్కండుగోసినఁ గాయ దింకఁ, జీడపట్టును మిగులఁ బ్రసిద్ధ మిదియు.
గీ. అయిదువందలడెబ్బదే డగును బాలు, పితుకుచుండంగఁ జూడఁ జేఁపినది మరలఁ
జేయు నెగఁజేఁపు క్రిందను చెడును గొడ్డు, చిట్టెఁడీయదు గంపెఁడుచిట్టు దిన్న.
క. ఏనూటడెబ్బదెనిమిది, యూ నొక్కనిదృష్టిపడిన నావుపాదుగులో
మానెఁడుపాలకు నడ్డెఁడు, గానంబడు రక్త మిది ప్రకాశము జగతిన్. ౫౭౮
క. ఏనూటెనుబదికొక్కటి, యూను గొఱంతగఁ బచించు నవసరముల నె
వ్వానికొ కన్నుపడంగను, బోసది నీరుగనొ పెద్దపుర్వులుగానో. ౫౭౯
గీ. అయిదువందలయెనిమిది యగును జిత్ర, దృష్టి తాఁబెట్టు నన్నంబుఁ దృప్తిగా న
మృతసమానముగా నేరికేని వారలు, పెట్టునది చూడ నోపదు వెఱ్ఱితల్లి. ౫౮౦
క. ఏనూటెనుబదియొక్కటి, యూ నేత్రముకంటె మిగుల హస్తముకంటెన్
మానవులదర్శనంబున, జానొక దోషంబు సర్వసామాన్యముగాన్. ౫౮౧
క. ఏనూటెనుబదిరెండగు, నేనూరికిఁ బోవునపుడు నీవెదురైనం
గానేరదు కార్యం బని, మానసమునఁ బుట్టుశంక మఱి యట్లగుగన్. ౫౮౨
క. ఏనూటెనుబదిమూఁడగు, నేనీదినమునను లేచి యెవ్వరిమొగముం
గానంగానో యిట్టివ, మానం బయ్యెనని చెప్పుమాటలు వినినన్. ౫౮౩
క. ఏనూటెనుబదినాలుగు, మానవదర్శనముకంటె మాటలదోషం
బౌను ప్రయాణముపట్టునఁ, గానంబడు దానిఫలము కడువేగమునన్. ౫౮౪
గీ. అయిదువందలయెనుబదియైదు మీర, లెక్కడికి వెళ్లుచున్నార లెపుడువత్తు
రనిన విఘ్నంబు గావుట నన్యులేగు, నప్పుడెదురుగ రారు మాటాడ రరసి. ౫౮౫
గీ. అయిదువందలయెనుబదియాఱు పిడప, నెవ్వరేమందురో యని యింటిముందు
వచ్చి బిడ్డకుఁ దెండు పావడకుఁబట్టు, పసుపుఁ గొమ్ములు దెమ్మని పలుకుఁ బతిని.
గీ. అయిదువందలయెనుబదే డగును నరులు, పరులఁ గనుఁగొని చేయునప్రలాప
మునకు నాక్షేపమును పేర ముఖ్యవిషయ, ములను గొన్నింటిఁ దెల్పుట మోసగాదు
క. ఏనూటెనుబదియెనిమిది, యూనష్టావక్రుఁ డంగజాకృతులను హా
స్యానుకృతిం దొంపాడుచుట, దీనం బలుదెఱఁగులుండుఁ దెలియవలసినన్. ౫౮౮
క. ఏనూటెనుబదితొమ్మిది, యూ నెంతప్రమాణముంటి నని తన్నెఱుఁగం
డైనను బొడుగరిఁ ద్రాడని, జానోజీ యనుచుఁ బొట్టిఁ జక్కటులడువన్. ౫౮౯
గీ. అయిదువందలతొంబది యాలయముల, దేధనమును ముచ్చిలు దిట్ట దొంగ
తనముచేసినఁ బుట్టు నిర్ధనుఁడుగాఁగఁ, జాతకమ్మని ధర్మము ల్వలికెనెని. ౫౯౦

క. ఏనూటతొంబదియునొక, టౌ నొక్కని కెంతవానికైనను గొంచెం
బూనమునగఁ బల్కకుండిన, చో నిద్దురపట్టకుండుచో ప్పురసికనన్. ౫౯౧

క. ఏనూటతొంబదియుం రెం, డౌ సుసింభభరుఁడు నవ్వ నాయతజఘనుం
గానంగ వెనుకబనువని, తానెక్కిన బండి కలకఁ దలఁపండైనన్. ౫౯౨

క. ఏనూటతొంబదియుమూఁ, డౌ నూనె మొలుంగుకొప్పు టూర్యను జొల్లెం
బూనినపంచదాకని నగు, నేని న్నొగసులసఁ గాలమిదియా యనుచున్. ౫౯౩

క. ఏనూటతొంబదియునా, ల్గౌ నుబ్బినబుగ్గలతివ యవటీటను ఘో
జానూన దీర్ఘకంధర, న్యూనతఁ బొడగన్నపట్ల నులుకుచు నుండున్. ౫౯౪

క. ఏనూటతొంబదే న్గౌ, పీనుఁడు గొల్లాయుఁగట్టుఁ బిఱుఁదులు దిగవం
చానఁగ నవ్వినఁ బౌరుఁడు, జానపగుం గేలిసేయ సంసిద్ధముగాన్. ౫౯౫

క. ఏనూటతొంబదా అవ, ధానింగని యాశుకవి వితాయని నవ్వన్
ధీనిధిని యాష్టగాని ము, హానాటకకర్త నట్టహాసముసేయున్. ౫౯౬

క. ఏనూటతొంబదేడగుఁ, జీనాంబరధారిఁ గాంచి చిఱునవ్వనఁ బ్రా
చీనావీతిస్వదేశవ, సానుఁడు సఖుఁ జూచుచున్ దిసంతులుగొట్టున్. ౫౯౭

క. ఏనూటతొంబదెనిమిది, యౌ నలగూర్జనిఁ గేరళాంగన ద్రవిడ
స్త్రీని యావని సద్దేహం, బౌ నయమార్గనిధి నలకునుస్మృతిని నగన్. ౫౯౮

క. ఏనూటతొంబదింటికిఁ, బైనొకతొమ్మిది వహించు బావమఱఁదుల
జ్ఞానావమానపద్ధతి, మానింపక చేయుహాస్యమార్గము లెల్లన్. ౫౯౯

గీ. ఆఱువం[illegible]లెల్లు బాల్యమున ముద్దు, కోఱకుఁ దండ్రులఁ దాతలఁ గోరతిట్టు
మనుము నేర్పుదురేని క్రమాభివృద్ధి, నదియ యగుఁ గూసువిద్యగా నర్భకులకు.

ఇది షష్ఠశతకము.

సప్తమశతకము.

గీ. ఆఱువందలయొకటి విద్యార్థు లన్య, బలపములు లేఖినులును జాఁపలును దొంగి
లించి పట్టువడన్ నాకులేవె బలప, ములును గంటము లనుచును బూకరింప. ౬౦౧

గీ. ఆఱువందలరెంటిలో నన్యపుస్త, కంబు హరియించి నెమలియీఁకలను దాఁచి
దొరకువడి సిగ్గువడి చెడుదురు దురభ్య, సనములను బాలురని వెట్టి చాటిచెప్ప.

గీ. ఆఱువందలమూఁ డుపాధ్యాయు చవర, యొత్తుకొనిపోయి మాయమ్మ యిచ్చె ననుచు
బొంకి పేరున్న దెఱుఁగక బుద్ధిహీను, లపహాసనదుర్వచములపాలగుదు రేని. ౬౦౩

వెఱ్ఱికి వేయివిధములు.

గీ. ఆఱువందలనాలుగౌ నరయ కొకరి, వస్తువుల బాలకుండు దే వానినింటి
పెద్ద లర్థార్థులై పెఱకీర్తి నమ్మఁ, జూపినను బాలు వారింపఁజూడ కున్న. ౨౦౪

గీ. ఆఱువందలయైదు బితరార్థములను, జూడ నవి తానుహరియింపఁజూచుజాడ
లాదవఁజేసెడు తలఁపను నొజ్జగాక, శిక్షకులు లేరు నేర్పంగఁ జేయివట్టి. ౨౦౫

గీ. ఆఱువందలయాఱు కన్నట్టిదెల్లఁ, దనకు రావలయునటంచుఁ దలఁచి దాని
కొఱకు బహుకష్టములఁ బడి కొనలుసాగు, నోర్వలేమిని గుందుచో నొప్పువెఱ్ఱి.

గీ. ఆఱువందలయేడగు నల్లికాని, కున్నవని లేదు తనకని యొప్పుచాల
కిరుదెఱంగుల వగచెడు హీనుమనసు, వట్టివాలార్చు వెఱ్ఱి సుస్పష్టముగను. ౨౦౭

గీ. ఆఱువందలయెనిమిది యఱుగునొక్కొ, పరులవిత్త మటంచును బరిగణింప
కెదురుచూచుటచే బుద్ధిహీన మగును, దానిచేఁ బుట్టువెఱ్ఱి కొందఱకు జగతి. ౨౦౮

గీ. ఆఱువందలతొమ్మిది యగుచు వెఱ్ఱి, యెద్దియో లోపముండిన యెడను బట్టు
వసతిలే కూడనింబాడు ప్రజ్ఞ యదియ, కారణం బగుచుండు సాధారణముగ. ౨౦౯

గీ. ఆఱువందలపది చూడనగును దావు, మెదడునకు లేకపోయిన మిక్కిలియును
జిన్నతలతోడఁ బుట్టిన చిన్నవాండ్ర, చేష్టలను వారితండ్రులచేష్ట లరసి. ౨౧౦

గీ. ఆఱువందలపదునొకం డగును దైవ, మనుకూలముగా నుండుటరయ కల్ల
వారివలె నాకు వలయు నైశ్వర్య మనుచుఁ, బాటుపడి వ్యర్థుఁ డగువాని భ్రాంతి వెఱ్ఱి

గీ. ఆఱువందలపండ్రెండు వ్యర్థశూన్య, వాదముల నాలకించి యపప్రలాప
మాచరించుచు సద్బుద్ధి యాదరింప, నారటంపడ బుద్ధివికాగ మగును. ౨౧౨

గీ. ఆఱువందలపదునమూఁ డగును ధనికుఁ, డయ్యు సామర్థ్యముండియు నడుగుదాఁట
కాలరుల మాట దుష్కార్యజాలకృతి స్వ, మాన మెఱుఁగక చెడు పరాధీనువెఱ్ఱి.

గీ. ఆఱువందలపదునాలు గగును హంస, లేదు కలిలోన సింహంబు లేదు కాకి
కాదిదియు వేఱుపక్షి నిక్క మగునవిగ, తించె ననుచును దలతిక్క దిరుగకున్న.

గీ. ఆఱువందలపదునైదనంత మొడమె, గలదు తెఱుగ దటంచు దుష్కార్యపరతఁ
గన్నుఁగానక వావివంగడము లెఱుఁగ, కయును విహరించు దుర్బుద్ధి కయిపుగాదె.

గీ. ఆఱువందలపదునాఱు వ్యవహరింపఁ, బడు ధనాఢ్యాశ లేవడివలనఁ దనకు
నదివలయు నిద్దివలయు నం చందరాని, కోరుకుల గోరుమనుజుని జేరియుండి. ౨౧౬

గీ. ఆఱువందలపదునేడు వ్యర్థు లన్య, విత్తయువతీప్రలోభంబు వెలఁదు లన్య
విత్తయువకప్రలోభంబుఁ జిత్తమందుఁ, గలిగియుండుట యాశనాఁ గాంచుఁ బేరు.

గీ. ఆఱువందలపదునెన్మి దగు నహర్ని, శంబులు దరిద్రులు మనోరథంబులఁ గడ
పఁగను వారిచ్చిరేని యీపట్ల నర్థ, వంతుఁడను గానె యని వృథా చింతసేయ.

గీ. ఆఱువందలపందొమ్మి దగుచు వలఁదు, కొన్నవన్నియు వచ్చునా యెన్నఁడైన
వచ్చు రాకుండు గానితోపాటు విద్య, కై ప్రయత్నింపకుంట నిరాశయనఁగ.

గీ. ఆఱువందలయిరువది యగుఁ బరార్థ, మంగుఁ గాంక్ష యొనర్చుట యాసలేని
వాఁడుగలఁడొక్కొ సన్యాసివంటివాఁడుఁ, గాంక్ష సేయుఁ బరార్థసంగ్రహము పొంటె

గీ. ఆఱువందలయిరువదొం డగుచు బరుల, వలనఁ దాఁ గోరుసర్వంబు వచ్చినట్టి
వస్తువులపైని బెఱయిఁగ ప్రాలసీక, కాంచుకొని యుండువానికాంక్ష కగునింద.

గీ. ఆఱువందలయిరువది యవలరెండు, చనును నాకంటెఁ గలఁడె యైశ్వర్యవంతు
డెంచఁగను నన్ను దర్శింప కర్థఘటిక, యుండలే రను చిత్తసమున్నతికిని. ౬౨౨

గీ. ఆఱువందలయిరువది యందుమీఁద, మూఁడు నాకంటెఁ జదివినవాఁడు లేఁడు
డొక్కశుద్ధి యయినను వాఁడు విధిలేదు, నన్నుఁ జూడక యని గర్వనటన దెలుప.

గీ. ఆఱువందలయిరువది నంటి నాల్గు, విస్తరిల్లును వాఁడెంత వీనిధనము
వీని విద్యయు నెంత నావెనుక నిలువ, నర్హుఁడే యని యెల్లర నవమతింప. ౬౨౪

గీ. ఆఱువందలయిరువదియైదు నీవు, చేయునది యేమి-చెప్పకో-చేతనైన
నేను రేపేగి సభలోన నిమ్మకాయ, వాట మొనరింతని తిరుగఁబాటు సేయ. ౬౨౫

గీ. ఆఱువందలయిరువదియాఱు బీద, వాఁడు ఘనకాంక్ష సేయు స్వాభావికముగ
నర్థవంతుఁడు నీచమార్గానుసృతిని, గాంక్ష సేయుట తగదని కానకున్న. ౬౨౬

గీ. ఆఱువందలయిరువదే డగుచు స్వల్ప, వేతనంబులచే ధనస్పృహ యొనర్ప
న్యాయదీక్షితులైనపరార్థ్యు లధిపు, లర్థమాశించి లంచంబు లందుకొనిన. ౬౨౭

గీ. ఆఱునూటిర్వదెన్మిది యగును దమకు, లంచములు మాటలాడఁగా నుంచుకొందు
రాంతరంగిక నొక్కని నధిపు లంచు, లోన గుటకలు మ్రింగు నలోభివెత్తి. ౬౨౮

గీ. ఆఱునూటిర్వదియుఁ దొమ్మి దగును నీచు, పక్షమొనరింపఁ జెప్పుదు వారికిచ్చు
నది యటుంచుము నాకెంత యనుచు సంత, డిని సమారాధనము సేయు ఘనునిబ్రదుప

గీ. ఆఱువందలముప్పది యధిపు వనిత, జగతిఁ బాలింపఁ జను భర్తసన్నిధాన
వర్తులకుఁ గోళ్లఁ గొనిరంచు వచ్చునపుడు, నేయిదెం డూళ్లలోన దండియని చెప్ప.

గీ. ఆఱువందలముప్పదొం డధిపుఁ డింటఁ, గుడువఁ బిల్చినచేలుల చెంగులనుగల్గు
ముడియ విప్పెడునట్టి యప్పుడతి ముడియ, విప్పునా సుప్రసిద్ధికి వెలయుఁ బేరు.

గీ. ఆఱువందలముప్పది కవలరెండు, మాధవుం బడిగింప శ్యమంతకంబు
వేసిరొకనింద నన్నయ భీమకవిని, విన్నదియులేదు నిందలు వేసె రెట్లు. ౬౩౨

గీ. ఆఱువందలముప్పది కవల మూఁటఁ, బాముపకు నంతభయమందఁ డాముగొన్న
రాజునకుఁ దెల్పుబెటు గవిరాఁగ నాత్మ, పదవిచెడకుండ నని మంత్రి భయమునంద.

గీ. ఆఱువందలముప్పది యవలనాల్గు, పండితుఁడు వచ్చెనేని భూభర్త కెఱుఁగఁ
జెప్ప కాస్థానపండితుఁ డిప్పు డసట, యని పిఱికితనమ్మున నంజెనేని. ౨౩౪

గీ. ఆఱువందలముప్పదియైదవ గృహస్థుఁ, డద్రియాభివృద్ధి నడఁచు టేయద్భుతంబు
వృద్ధికిని రాఁదగినశిష్యు నేపునొజ్జ, యడఁగఁ ద్రొక్కుట కాక మహాద్భుతంబు.

గీ. ఆఱువందలముప్పదా అధికునొద్దఁ, దనకుఁ గలచనవునఁ జేసి తగినవాని
గుణము లవగుణములుగఁ జేర్కొని యుపండి, తుం డనూయను దరిఁ జేర్పకుండెనేని

గీ. ఆఱువందలముప్పదే డధిపునొద్దఁ, దనకు వచ్చెదునది నొల్లుకొనుచు నొరులఁ
గూర్చిచెప్పుటకుఁ గుధి జంకు నొకవేళఁ, గినిసి తన కిచ్చుదానఁ దగ్గించునేమొ.

గీ. ఆఱువందలముప్పది యవ్వలనెని, మిదియగు నధికారంబుచే మిట్టిపడుచు
బిచ్చగాండ్రన విజ్ఞుల వెడఁగుఁదనము, తెలియ రవ్వారియుద్యోగబలము వీరు. ౨౩౮

గీ. ఆఱువందలముప్పది యవలఁదొమ్మి, దధికృతులు తమ్ముఁ బండితులాశ్రయించు
టాత్మగౌరవహేతువం చరయ కర్థి, విధమునం జుల్కఁజూచుట వెకిలితనము. ౨౩౯

గీ. ఆఱువందలనలువది యర్థపుండు, పండితుని దీవనల గ్రహింపం దలంప
కాసవడుఁ బొగడించుకో నాత్మయుందుఁ, తద్జ్ఞు లద్దాని వెంగలితన మనారె ౨౪౦

గీ. ఆఱువందలనలువది యాలనొకటి, యఖిలవిద్యల మఱపులేనట్టి శాస్త్రి
వచ్చినపుడెల్ల నెవరని ప్రశ్నచేయు, ద్రవ్యవంతునిఁ బట్టు పరాకువెఱ్ఱి. ౨౪౧

గీ. ఆఱువందలనలువది యవలరెండు, బ్రహ్మరాక్షసిపట్టినవానియింట
దండమున నున్నగుడ్డలు తగులఁబడువి, ధమునఁ దోఁచుట చిత్తవిభ్రమ మటండ్రు.

గీ. ఆఱువందలనలువది నంటిమూఁట, నర్థికిచ్చిన నిచ్చి యీయకయ పుచ్చి
యూరకుండక కూలిచేయు మని బండి, లాగుమని బుద్ధిచెప్పఁ బ్రలాపమగును.

గీ. ఆఱువందలనలువది నైనపిదప, నాల్గు పరులకు బోధించునయపథంబు
తాను దిగనాడుటొరుల కింతయును దెలియ, దనుకొనుటయజ్ఞతాగుణమండ్రు బుధులు.

గీ. ఆఱువందలనలువదియైదు తాను, జౌర్యమొనరింపఁగడఁగు స్వజ్ఞానమునను
దాని నన్యులెఱుంగుచో హానియనిత, లంచు టగును మఱపు తెఱ పంచువెఱ్ఱి. ౨౪౫

గీ. ఆఱువందలనలువదియాఱు నశ్వ, రంబగు ధనమ్ముచేకొని రాత్రి పవలు
శాశ్వతంబగు నయశము సంగ్రహించు, కొనఁగఁ దివురుట లాహిరి యనెడువెఱ్ఱి.

గీ. ఆఱువందలనలువదే డగును మాన, మెడలి తలిదండ్రులను వీడి యెవరుచెప్ప
వెనుకముం దెంచ కొరులను వెంబడించి, గుణధనము గోలుపోవఁ జొక్కునకుగుఱుతు

గీ. ఆఱువందలనలువది యవలనెన్మి, దగును వితీగినమూదియు నంతమందు
వెంటరాదని యెఱుఁగక విత్త మర్థి, కిడక యడుగని క్రొర్యుల కిడుటమత్తు. ౨౪౮

గీ. ఆఱువందలనలువది యవలఁదొమ్మి, దడుగులంబట్టి నాఁడిన యర్థిఁ దన్ని
కోడిమలం దొంగ తలవట్టి గుంజి యర్థ, రాత్రమునఁ గొన్న మ్రొక్కినర్థపతిసిగ్గు.

గీ. ఆఱువందలయేఁబది యగును ధనిపుఁ, డర్థులా మీరు మాకలసె నధికు లండ
అను నొసంగఁడు కెల్లరను నొసంగి, చదికిలంబడుదు మనిహాస్యంబు నెరప. ౨౧౦

గీ. ఆఱువందలయేఁబదియాఱింత నొకటి, శైవులకుఁ బెట్టరాదని జైనులకును
బుడుకరాదని శ్రీవైష్ణవులకు మాత్ర, ము పిడికెఁడుపెట్టు నెఱదాత మొఱకుఁదనము.

గీ. ఆఱువందలయేఁబదియండ రెండు, ధనికుఁడన నెవ్వరైన యాచనకు వత్తు
రధిపులు కరగ్రహాయత్తు లగుదు రనుచు, బెదరుచూపులఁ జింతించు టదరిపాటు.

గీ. ఆఱువందలయేఁబదినంటిమూఁడు, పిసినిగొట్టని తిట్టినఁ బెడచెవి నిడి
పోయెఁ బ్రాణంబులనఁ బీడపోయె ననుచు, మిన్నకుండుట గొబ్బర్వని యెన్ను జగము.

గీ. ఆఱువందలయేఁబది ననుసరించు, నాల్గు లోనికి నర్థిరా నయము చూపి
మాడ యిడి పంపి ద్వారస్థు పూసవేత, నమునఁ దెగఁగోయు దానశౌండగరిమంబు.

గీ. ఆఱువందలయేఁబదే నాభరణము, గుత్తమై తొల్పరాకున్నఁ గుడుపుమాని
యంగములు చిక్క నవ్వాలనవధరించు, నట్టిముసలాగ్రబుద్ధులఁ బట్టుశెట్టి. ౨౧౫

గీ. ఆఱువందలయేఁబదా అధిక యాచ, కులని పండితులని పండువులని యుత్స
వములని వివాహములని యు వడుగు లనియు, విన్న!వ్యయభీతి మైకము న్వొత్తిపట్టు.

గీ. ఆఱువందలయేఁబదే డవళ మనెడు, వెఱ్ఱి వ్యసనంబులం జిక్కి విత్తనాశ
మరయ కాపులబోధల నాలకింప, కెప్పుడుఁ దదేకనిష్ఠితుం డేనిఁ బొందు. ౨౧౭

గీ. ఆఱువందలయేఁబది ననుగమించు, నెనిమిది గృహాంతరావస్థవినక పణ్య
యువతియే ప్రాణ మద్దానియొడలె జగమ, టంచు విహరింప మైమఱ పనఁగఁబడును.

గీ. ఆఱువందలయేఁబది నానుతొమ్మి, దష్టకష్టములంబడి యార్జనంబు
చేసినట్టి ధనంబు డించి చనలేక, తలకడను మాటఁబెట్టుకో దైన్యమగును. ౨౧౯

గీ. ఆఱువందలయఱువది యంతమందు, భూశయనమునఁగూడ డబ్బువిడఁ బ్రాణ
మెడలకుండిన రూప్యము ల్గడిగి నోట, బోసినం బోవు నతనిది మోహ మగును. ౨౨౦

గీ. ఆఱువందలయఱువది నాశ్రయించు, నొక్క టీలోకమెల్లఁ దానొక్కరుండ
సృష్టిచేసినయట్లు నాయిది యు నాది, యనుచు మమకారమందుట కగును బేరు. ౨౨౧

గీ. ఆఱునూఱులమీఁదట నఱువదియును, రెండు నెలలోప లగును బూర్తి శత మొక్క
రేఁడు బ్రదికిన రెండు గావే యటంచు, నెవరికోసమొ గడియింప నెంచుచింత ౨౨౨

గీ. ఆఱునూటిఱువదియుమూఁ డగును మించె, మాట యడుగంగ వచ్చిన మార్పు పెట్టు
లందుమే కాని యెందఱకంచుఁ గన్ను, మూసి యోజించుటకుఁ బేరు మూర్ఛయనఁగ

గీ. ఆఱునూటిఱువదియునా ల్గగును దైవ, మా యొసంగఁగరాదె నీవందఱకును
మాపయిని బడ రీదిక్కుమాలినట్టి, ప్రజయనుచు దైవమును బల్కఁ బ్రార్థనంబు. ౬౬౪
గీ. ఆఱువందలయఱువదియైదు చావ, రాద యాచకు లందఱుఁ బ్రాణభీతి
యేల వారికి నట్లేని నేడిపింప, రనుచుఁ జింతించు టగును గృపాతిశయము. ౬౬౫
గీ. ఆఱువందలయఱువదాఱగును నిన్ను, నెవరు కొందురో యొకపఱకేని నర్థి
కొసఁగక గడించి చత్తు మొట్టో ధనంబ, యేమికానుంటి వన దుఃఖ మిలను వెలసి.
గీ. అఱువందలయఱువదే డడుగలేదు, పెట్టలే దేల దైవమా వెంటఁదిరుగు
చుంటి ననుఁజంపఁ దిని పడియుండఁ గన్ను, కుట్టెనా యను ధనియనాకులత యొప్పు
గీ. ఆఱువందలయఱువదినంది యెనిమి, దాధిపత్యంబొ చదువో నాయార్జనమున
కేల ననుజీవుల ట్లలయింత్రు చదువ, రులును నధికారు లనిన విరోధ మగును. ౬౬౮
గీ. ఆఱువందలయఱువదియవ్వలఁ దొమ్మి, దగును శౌర్యము లేకున్న నంతకంటె
ముందుఁ బుట్టిన నెంతసొమ్ము గడియించి, యుందునో యనఁ బరితాప మొప్పుధనికి.
గీ. ఆఱువందలడెబ్బది యాలుబిడ్డ, లకును బెట్టితి నేఁడింటి నాయమునకుఁ
జాఱుదలపుట్టదా వృథా పడితిఁగష్ట, మూర యనఁగఁ బశ్చాత్తాప మనెడివెట్టి. ౬౭౦
గీ. ఆఱునూటడెబ్బదియొక్క టగును గడ్డి, తింటి నార్జనకై పడియుంటి నొకరి
జోలి నాకేల యనుచు నాజోలికేల, వచ్చు నెఱుఁగదె మిత్తి యస్వానిదిటవు. ౬౭౧
గీ. ఆఱునూటడెబ్బయురెం డన్నియెన్ని, కలకుఁ దానుండకున్న లోకము నిలువదు
తానె మూలము లోకమంతకును దన్నుఁ, బిలువకుండినఁ జెడునను వెట్టితలఁపు. ౬౭౨
గీ. ఆఱునూటడెబ్బదియుమూఁ డాదిభిక్షు, మీఁది మీపేరు ముందుండ మే లటన్నఁ
బొంగి పెద్దంకెఁ బద్దులోఁ బొందుపఱుచు, నతనిదార్ఢ్యంబు గాదె సాహసమనంగ.
గీ. ఆఱునూటడెబ్బదియునా ల్గధికదుర్వి, నీతు లెవ్వరో వారి కిన్వీం దటన్న
నేను నేనని యెల్లరు నెగువుపీఁట, కాసపడి వచ్చువారిధైర్యము వహించు. ౬౭౪
గీ. ఆఱువందలడెబ్బది యైదు శిష్టు, లకును విందన్న నవినీతులకడ నిల్చి
సాహసులె సిద్ధమగుదు రీసవ్యసాచు, లన్యుఁ జేసెడినాక్షేప మగు నలజ్జ. ౬౭౫
గీ. ఆఱువందలడెబ్బదియాఱు నేన, మద్యపాయిని నిటశిఖామణిని వంచ
కాగ్రపరుఁడఁ గులభ్రష్ట ననుచు నెందు, కైన సిద్ధపడంజాలు నదియ యాశము. ౬౭౬
గీ. ఆఱువందలడెబ్బదే డగతికుండు, కులముతక్కువపనిచేసి క్రుంగియుండ
కదియ ఘనకార్య మని మీర లంగఱు నిటు, లాచరింపుఁ డనంగ ధైర్యాతిశయము.
గీ. ఆఱునూటడెబ్బదియెన్మి దాపదఁ దరి, యింప దుష్టాన్నము భుజించి యేన కార్య
కూరుఁడ నటంచు లేచుట చూరుమిగిలి, రచ్చలం దెక్కుటగును జౌరవ యనంగ.

గీ. ఆఱునూటయెబ్బదితొమ్మిదగు నకార్య, కరణమున నిర్దయశునిఁ గా గణనసేసి
కొనుచుఁ ద్రొక్కెడ వసఁగను దినెన సేసి, పంచె మనువెట్టి దుర్గతియందు రెండు.

గీ. ఆఱువందలయెనుబది యనువితంబు, చేసి శిక్షితుఁడై యది చింతసేయ
కొక్కడోసెఁడకాడె యం చూర్చి తుడిచి, వేసికొనుటకుఁ ద్రిభువనవిజయ మంత్రు.

గీ. ఆఱునూటనెనుబదియొం డాహ్యసభను, నేవచాపత్యమును దెచ్చి యిట్టిసురుచి
రాంగు నే లోకమునను సమర్పణంబు, చేసితి నటంచుఁ జూపుట వాని యగును.

గీ. ఆఱునూటయెనుబది రెం డాలుబిడ్డ, లెవ్వరును లేనివాఁడు సాక్షిప్ట మగును
శుల్కములు దీయుపెండ్లిండ్లు చూడ నిదిశి, లాత్మరమ్మని వల్కఁగా నగు శపథము.

గీ. ఆఱునూటయెనుబదిమూఁ డాంత్రరంగి, కానవరతాన్యకామినీహారి లేచి
నాగవాసంబుఁ జూడఁ గృష్ణచరితంబు, వినను దశమంబు చదువనం చనఁ బ్రతిజ్ఞ.

గీ. ఆఱునూటయెనుబదినా ల్గనుభవంబు, గలజనము చెప్ప వినక నిష్కారణముగ
దిగి యొనరించి దండుగఁబడి వెల్లపోయి, నోట వ్రేలిడుకొనుట యనుభవ మగును.

గీ. ఆఱునూటయెనుబదియై దతఁడు చేయు, దాన లోపములున్నవి నేను జేసి
చూపెద నటంచు వట్టన్నఁ జోరవచేసి, తాను లోపముసేయఁ దొందర యటంద్రు.

గీ. ఆఱువందలయెనుబది యాఱు కన్ను, దెఱవలే దింతలో మించు దేశహితము
చేయువారలు లేరని సిద్ధపడుట, సభల వాగ్జృంభణమ్మును రభస మగును. ౬౮౭

గీ. ఆఱువందలయెనుబదే డెగును బొజ్జు, పచ్చియాఱగు నంకెళ్లు పట్టువిడువ [కతన.
వార్యసభనిల్చి యేమేమొయనఁగఁ బోవు, "నయితె" "యిఖనేమి" యంచుబాల్యమ్ము

గీ. ఆఱువందలయెనుబది యైన వెనుక, నెనిమిదగును గ్రంథములలో నేమి కలదొ
చగునలే సంగుకైన నాసక్తి లేదు, శక్తిలే దూహలకు మొగ్గు చతురిమంబు. ౬౮౮

గీ. ఆఱువందలయెనుబది యావలఁదొమ్మి, దక్షిగోచర మగుదాని నరయలేఁడు
తెల్పినను గ్రహియించెను తెలివిలేదు, మాత్నశోధన కెగురుట యత్నమగును. ౬౮౯

గీ. ఆఱువందలతొంబది యగ్నిరపుడు, నెలకు నఱువదిదినములు గలవటనియెఁ
దోఁచుచున్నది గొణితము తోడుపడును, గ్రహగతికి నంచు నెంచ దూరశ్రవణము.

గీ. ఆఱునూటతొంబదియొక్క టడిగినాఁడఁ, బండితుల నెవ్వరికిని దోఁపదు కవిత్ర
యంబునం గలపదము లెన్న నెడునూహ, వాకులెక్కింపఁదోఁచె నన్నవగు నూహ.

గీ. ఆఱునూటతొంబదియురెం డరుణాగిరి య, దెప్డుపుట్టెనొ తెలియ నింతేని నెందు
జాడదొరకదు గాని శ్రీశైలపర్వ. తం బనాది యటన దూరదర్శనంబు. ౬౯౧

గీ. ఆఱునూటతొంబదిమూఁ డహర్నిశములు, పుట్టి యెన్నాళ్లొ కాలేదు భూమికంటెఁ
జాలనీవల యబ్దాలసాయమునను, స్పష్ట మని చెప్ప నగును నిస్సంశయంబు. ౬౯౨

గీ. ఆఱునూటతొంబదినాల్గు స్యందనంబు, లేలటాకని రెండేల రాలటంచు
నన్యభాషల నాల్గుమూఁడైన వెఱుఁగ, కాకళించుట విశద మజ్ఞాన మనఁగ. ౧౯౪
గీ. ఆఱువందలతొంబదే నార్యులవఱ, కును గలవు తోఁక లవిగదా క్రోఁతినుండి
మానవులు పుట్టిరనఁగఁ బ్రమాణ మనుచుఁ, జెప్ప నాకాశపుఁబురాణ మొప్పు నెందు.
గీ. ఆఱువందలతొంబదా ఱగును మనువు, మాటలే దంతయును వ్రాఁతమాత్ర మేను
సంజ్ఞలును గొన్ని గలవని చంటిపిల్ల, లెఱుక చేయుదు రన బుద్ధిహీనత యగు. ౧౯౬
గీ. ఆఱువందలతొంబదే డగునుదనపి, తామహునికాల మెఱుఁగఁ దుద్గ్రంథకర్త
వ్రాసికొన్నది నమ్మఁ డూరక యపార్థ, ములను దలక్రిందుచేయ దుర్బుద్ధి యగును.
గీ. ఆఱునూటతొంబదియెన్మి దగును బుద్ధ, గయను బడమట గుహాలోని కారుఫలక
లిఖితమును బట్టి తెనుఁగు ము శ్లేషటంచుఁ, జూచినట్టులె చెప్పుట చోద్య మగును.
గీ. ఆఱునూటతొంబదితొమ్మి దన్నిటికిని, సరియయినకాల మెఱుఁగరా దిరువదిరువ
దబ్దములు చేర్చిచూడ సత్యమున కంత, దవ్వుగా దని పలుక నిర్ధారణంబు. ౧౯౯
గీ. ఏడువందలవెఱ్ఱియకా నిన్నిగతుల, సకలసందేహములకు నాస్పదము గగన
హర్మ్యనిర్మితి నందఱు నద్భుతపరి, శోధకుం డని మెచ్చ నిర్బాధకంబు. ౨౦౦

ఇది సప్తమశతకము.

అష్టమశతకము.

గీ. ఏడువందలయొకటి దుర్వ్యాప్తి ప్రబలి, దేహమును రోగములకును గేహముగను
జేసి తన ప్రాణముల కన్యజీవములను, బలులు వేయుట బుద్ధిదౌర్బల్య మగును.
గీ. ఏడువందలరెండు మేనెఱుఁగ కల్ల, రిగను జిల్లరగాఁగఁ దిరిగి కృశించి
బాధపడువాని నిం ద్రాక్షిభస్మ మొక్క, మండలము పెట్టుకొమ్మన్న మనుజువెఱ్ఱి. ౨౦౨
గీ. ఏడువందలమూఁడు విజ్ఞోడుగాఁగ, సంచరింప సుపరిచితి సంగ్రహించి
నట్టియత్నము నమవస నర్ధరాత్ర, మునను వేరులు దీయించుకొనెడువెఱ్ఱి. ౨౦౩
గీ. ఏడువందలనాల్గు వేయిండ్లపూజ, రిగఁ జరించెడు మగనాలు మగనియొడల
మర్లమాతంగిపువ్వుల మలయజయుతి, నలఁద మిథునానురాగవిఖ్యాతి నొందు. ౨౦౪
గీ. ఏడువందలయైదు నీహ్రియరోగ, మితరులకు నెక్కకుండ మాయింటికడప
నడుమ మేనుబిగింతును నక్కకొమ్ము, సంగ్రహింపు మటన్న నసాధ్యమగును. ౨౦౫
గీ. ఏడువందలయాఱు నిర్వీడును శని, వాహనాదియోగం బబ్బ బ్రహ్మరథము
పట్టెదరు వెలిఁగెడు కడపట నొకానొ, క వెలుఁ గన్నను బొంగు టుత్కంఠ యగును

గీ. ఏడువందలయేడు నాకేని వెట్టి, కుదిరిపోయెను దలకుం జుట్టెదను చెండు
చేవరోకలి యెవ్వరో చెప్పనేమి, మూఁడుతలచుట్లు నిలువన ముదురువెట్టి. ౭౦౭

గీ. ఏడువందలయెనిమిది యెల్లరోగ, ములకు నిచ్చెద రక్షరేఖలను గలవు
తాయెతులు నుంగరములు దురాయికట్టు, లనిన నమ్ముట ప్రాణమ్ము నమ్ముటయగు. ౭౦౮

గీ. ఏడువందలతొమ్మిది యెవ్వరేమి, చెప్పినను వానినే నమ్మి చేసి చెడుట
లోనఁ గలతెల్వి గల దనులోన వినుట, లోన లేకున్న నది యొకలోభగుణము.

గీ. ఏడువందలపది యంబలేటి వచ్చె, ననుచుఁ బొంగెడికోడలి కత్తెగారు
చేతఁగోలబుఱ్ఱ చూపుట చెలఁగువెట్టి, తెలియఁబడు నెల్లవోఁ బరాధీన మనఁగ.

గీ. ఏడువందలపదునొకం డేమియన్న, నదియ నమ్ముట పార్థివాహారము విష
లిప్తమగు నేని యది నెమిలిగని యాడుఁ, బావురము గూయు ననఁగ విశ్వాసమగును.

గీ. ఏడువందలపంద్రెండు వృక్షములను, గూండ్ల సంజీవివుల్లలు గూర్చుఁ జెమరు
కాకులని వానినేటిలోఁ గలపఁ బాము, లట్ల యెగురుచు నని నమ్ముపట్ల జగతి. ౭౧౨

గీ. ఏడువందలపదుమూఁ డిప్పుడు జగతి, హంసలే దని లేదు సింహంబటంచుఁ
జాతకము వెన్నెలందిను జక్రవాకి, రాత్రి ధవుఁబాయు ననుచు నేర్పఱుచువెట్టి.

గీ. ఏడువందలపదునాలు గెసఁగుఁ జెండి, వెట్టి సర్వంబునందును వివిధగతుల
నద్భుతంబు పిపీలికాద్యఖిలగురుని, వఱకు దీనిని గెలిచినవారు లేరు. ౭౧౪

గీ. ఏడువందలపదునైదు పృథివి మొదలు, పంచభూతమ్ములను మ్రింగఁ బ్రళయ మెదురు
చూచుచుండును భూతముల్ చూచుచుండు, లోకమును మ్రింగఁ జూచును లోకమెపుడు

గీ. ఏడువందలపదునాఱు మృత్యువు యమ, కాలదుష్కార్యములు జగజ్జాలమును భు
జింప వస్త్రంబు దెఱచి కాంక్షించికొనియు, సిద్ధముగనుండుటను దెలిసికొననగును.

గీ. ఏడువందలపదునేఁ డిదేమిలెక్క, ప్రాణులు భుజించుఁ బ్రాణుల నైలుమొదలు
నోరులేనిజంతువులు నాహారమునకుఁ, గడఁగినవి తిండిలో నిదిగాదె వింత. ౭౧౭

గీ. ఏడువందలపదునెన్మి దేటి చెఱువు, శావి యిట్టివి యత్తల బారినుండి
తోలఁచి యొలయించి పతులకౌఁగిలులకెడపి, తెచ్చి కోడండ్ర మెసవు నత్తిపియేమొ

గీ. ఏడువందలపందొమ్మి దేమియముఁడు, ప్రాణులను జంపితినక యల్పముగ నెంపో
డాఁగియుండిన జీవు దృఢంబుగాఁగ, నతినిశితపాశబద్ధుఁ జేసి తిగియంగ. ౭౧౯

గీ. ఏడువందలయిరువది యిట్టివెట్టు, లను గనియె యెంతయొడలున్న లక్ష్యపెట్ట
కీఁగ చీమయు దోమయు నేర్చికొనియె, ప్రాలఁ గుట్టఁగ రతిసేయ వలయునెడలు.

గీ. ఏడువందలమీఁదట నిరువదొక్కఁ, డెల్ల వర్జించి యడవిలో ఋషులు ప్రాణి
కోటి కాధార మగుగాలిఁ గ్రోలుచుంట, నుప్పవులునును దానియం దున్నకతన.

గీ. ఏడువందలయిరువదిఁ గూడురెండు, భూమిభర్తల కపరంజిభోజనంబు
చేయుచున్నను బిచ్చుకచిట్టివడియు, ములకుఁ జపలత్వముది తిండిమూలము కద. ౭౨౨
గీ. ఏడునూటయిరువదిమూఁ డిందునందు, ననుచుభేదంబులేకుండ నఖిలమునను
దిండివెట్టి ప్రసంగంబు దేకయున్న, లేదు స్వారస్య మీభూమి లోకమైన. ౭౨౩
గీ. ఏడునూటయిరువదినా ల్గమితోఁప, కున్నధర్మాధికారి కానున్నతీర్పు
నట్టిగనె యాఁపి పోయి యాహారమొనరఁ, జేసి మఱివచ్చి కూర్చుండి చెప్పుఁదీర్పు
గీ. ఏడువందలయిరువదియేను సభల, యాదినో మధ్యముననో లేకంతముననొ
తిండివెట్టి యొకింత లేకుండ జనులు, రారనుచు వ్రాయుచుంద్రు కార్యక్రమములు.
గీ. ఏడువందలయిరువదా ఱిట్టిసభను, జరుగదే గద శాస్త్రచర్చ ఫలహార
ముండకున్నను నడుమ నేమున్నదింకఁ, తిండికోసముకద యెల్లదేవులాట. ౭౨౬
గీ. ఏడువందలయిరువదియేడు మనకె, కాదు ఖండాంతరులకును గలదుతిండి
వెట్టి చలుదులబల్లల న్వింతపుస్త, కములు వెలసెను సభలలోఁ గలవుతిండ్లు. ౭౨౭
గీ. ఏడువందలయిరువది యెనిమి దింక, సర్వసాధారణపుఁదిండి జనులలోన
నున్న నొకవింతగా నైన నుండవలయు, దానికంటెను మిక్కుట మైనఁ జెడును.
గీ. ఏడునూటిర్వదియుఁదొమ్మి దింటనుదయ, మునవె యిడ్డెన పనికిఁ బోవునవు డన్న
మొంటిగంటకు లఘుభుక్తి యింటికేగి, సంజతటిఁ బాలు రాత్రిభోజనము తగునె.
గీ. ఏడువందలముప్పది యెపుడుఁగుక్షి, జీర్ణమగుటకు నెడమీక పూర్ణముగను
నింపిపెట్టినఁ దొలుతఁ దానింపె యగును, బిదప రోగోదయంబగు వెట్టితిండి. ౭౩౦
గీ. ఏడునూటముప్పదియొక్క టింటరెండు, రువ్వములు దిని పనికిఁ బోబువ్వ మూటఁ
గట్టుకొని చేతఁగొనిపోవుఁ గరవటముల, నించి కొనిపోవు నంటుసొం టెంచకుండ.
గీ. ఏడునూటముప్పదిరెండు దృష్టిదోష, మించుక యు లెక్కసేయఁ డస్పృశ్యతావి
చారమున కెడయీయఁ డాచార మెడవు, బాఢబత్వంబు నిల్పుకోఁ బాటుపడును.
గీ. ఏడునూటముప్పదిమూఁడు నెల్లిదంబు, నేసి యొరులను లఘుభుక్తి చేయ కెట్టి
గడపుదురు పట్టుమని నాల్గుగంటలంచు, రేయి యెట్లుపవసియించు నోయెఱుంగ.
గీ. ఏడునూటముప్పదినాలు గింతికింటు, నాదివారము రా భయం బమవసయును
బితృతిథులు వచ్చుచున్నఁ జెప్పెడిది గలదె, పథకమప్పటికప్పు డే ర్పాటుసేయు.
గీ. ఏడువందముప్పదియేను తిండి, దేహపరిపుష్టికో రోగదీప్తికో యె
ఱుంగ రింటను లేకున్న నంగడులకుఁ, బోయి చిఱుతిండి యరువుగాఁ బుచ్చికొంద్రు
గీ. ఏడువందలముప్పదా ఱిట్టు లన్న, ములనుదెగడుటచే ద్వేష కలనన్న
దోష మొదవునో మనకు నాత్రోవపట్టు, తడునో యని యూహచేయనిపట్ల వచ్చు

గీ. ఏడువందలముప్పదియేడు గలిమి, యున్న బలమున్నఁ దినవచ్చు నొకరి కింత
యంటచేయవి గ్రుపసండు బ్రహ్మమగునె, యక్కటా యని వాపోవునట్టివెఱ్ఱి. ౭౩౭

గీ. ఏడువందలముప్పదియెన్మి దెంగ, తా నిసువు లింటఁ జూచు చుట్టాలఁగ
మగని కొక్కనికే సొలమడమెఁ డెత్తి, దోసెపోయు నొకానొకతో యజాక్షి. ౭౩౮

గీ. ఏడునూటముప్పదితొమ్మి దెల్ల ప్రొద్దు, మగనిఁ బిల్లలఁ గనుఁ బ్రామి మగువ తాను
